


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:06 సంచిక :22 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 28 - సెప్టెంబర్ - 2025

## ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..




- తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డు విడుదల
- రాష్ట్రంలో ప్రతీ వర్గానికీ ప్రభుత్వం బాకీపడిందన్న కేటీఆర్
- ఎన్నికల ముందు రజనీకాంత్ లా.. ఎన్నికలయ్యాక గజనీకాంత్ లా మారిపోయాడు: హరీశ్ రావు

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడిందని, ఏ వర్గానికి ఎంతెంత బాకీ పడిందనే వివరాలను చాటిచెప్పేందుకే బాకీ కార్డును తీసుకొచ్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.



## ఏటీసీ ట్రైనింగ్ తో జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం తీసుకునే వారు ఉన్నారు

### సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దని వ్యాఖ్య

### విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు అవసరమన్న ముఖ్యమంత్రి

### అవసరమైన స్కిల్స్ యువతలో లేవని పరిశ్రమలు చెబుతున్నాయని వ్యాఖ్య

2లో

కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని భావించరాదని, ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం పొందుతున్న వారు ఉన్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మల్లేపల్లి ఐటీసీ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2034 నాటికి తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, మిగతా..2లో

# విద్యార్థులకు ఇకపై ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్

- (ఏటీసీ)లో ట్రైనింగ్ తీసుకునే విద్యార్థులకు వచ్చే ఏడాది నుంచి ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్ అందించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.
- టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌లను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు.
- నైపుణ్యం లేకపోవడంతో యువత ఉద్యోగాలు పొందలేకపోతున్నారని, అందుకే స్కిల్ డెవలప్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం తెలిపారు.
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు.

2లో



: నేటి యుగంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ ఆయన మేడ్చల్ జిల్లా మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు. టాటా టెక్నాలజీస్ వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు మిగతా..2లో

## ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్.. వెయిటింగ్ అంతా వాటి కోసమేనా?




: తెలంగాణలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ షెడ్యూల్ విడుదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయిం చింది. స్థానిక సంస్థల ఎన్నికలపై ఇవాళ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహిం చింది. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదినీ నిర్వహించిన సమా వేశంలో సీఎస్ రామకృష్ణారావు, అడిషనల్ డీజీ మహేశ్ భగవత్, పంచాయతీరాజ్, ఆర్థిక శాఖల ముఖ్యకార్యదర్యదర్శులు, ఎక్సైజ్ కమిషనర్ తదితరలు హాజరయ్యారు.

# దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్... ప్రారంభించిన ప్రధాని మోదీ

- ఒడిశాలో లాంఛనంగా సేవలను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన
- 26,700 మారుమూల గ్రామాలకు అందనున్న హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు
- సొంత టెలికాం టెక్నాలజీ కలిగిన ఐదో దేశంగా నిలిచిన భారత్
- త్వరలోనే ఈ నెట్‌వర్క్‌ను 5జీకి అప్‌గ్రేడ్ చేయనున్నట్లు వెల్లడి




2లో

ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో మిగతా..2లో

## హెచ్-1బీ వీసా.. కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్.. ఇదే వీసాతో ఎదిగిన మస్క్, సత్య నాదెళ్ల, పిచాయ్

- హెచ్-1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ ట్రంప్ ప్రభుత్వం సంచలన నిర్ణయం
- గతంలో 2000 నుంచి 5000 డాలర్ల మధ్య ఉన్న ఈ వీసా ఫీజు
- ట్రంప్ నిర్ణయంతో భారతీయుల అమెరికన్ కల చెదిరిపోనుందనే విమర్శలు

2లో



ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా భారతదేశంలోని లక్షలాది మంది సాంకేతిక నిపుణుల జీవితాలను మార్చేసిన హెచ్-1బీ వీసా కార్యక్రమంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎందరో భారతీయులకు "అమెరికన్ డ్రీమ్"కు ప్రవేశ ద్వారంగా నిలిచిన ఈ వీసా ఫీజును అమాంతం లక్ష డాలర్లకు పెంచుతూ మిగతా..2లో

## బరేలీలో రాళ్ల దాడి.. 1700 మందిపై కేసు.. మత గురువు నిర్బంధం




- బరేలీలో హింసాత్మకంగా మారిన నిరసన ప్రదర్శనలు
- 'ఐ లవ్ మహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ర్యాలీ
- పోలీసులపైకి దూసుకొచ్చిన ఆందోళనకారులు

## పండక్కి ఊరెళ్లేదెలా?.. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల మోత!




- దసరా పండగ సందర్భంగా ప్రైవేటు బస్సుల ఛార్జీల మోత
- మూడింతలు పెంచి ప్రయాణికులపై పెను భారం
- విశాఖకు బస్సు ఛార్జీ విమాన టికెట్ ధరతో సమానం
- నియంత్రణలో విఫలమవుతున్న రవాణా శాఖ అధికారులు
- ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లోనూ 50 శాతం అదనపు ఛార్జీలు

## ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని.. ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్




- ఐక్యరాజ్యసమితిలో కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన భారత్
- పాకిస్థాన్‌ది ఉగ్రవాదాన్ని కీర్తించే విధానమంటూ ఫైర్
- ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన విషయం గుర్తుచేసిన దౌత్యవేత్త

# రియాలిటీలోకి ఏఐ, క్వాంటం టెక్నాలజీ

### ఏఐ, క్వాంటం రియాలిటీలోకి: బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు నాయుడు

- ఏఐ(కృత్రిమ మేధస్సు), క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీ లోకి వచ్చేశాయని, ఈ రంగాల్లో కొత్త ఆవిష్కరణలు రావాలని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.
- స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన బీఎస్ఎన్ఎల్ 4జీ సేవలను ముఖ్యమంత్రి ప్రారంభించారు.
- 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీని అందుబాటులోకి తెస్తామని, 2030 నాటికి 6జీ సేవలు వస్తాయని సీఎం వెల్లడించారు.
- దేశం ప్రస్తుతం నాలెడ్జ్ ఎకానమీ దశలో ఉందని, స్మార్ట్‌ఫోన్‌ల వల్ల ఆర్థిక, జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని వివరించారు.




2లో

ఏపీ : ఏఐ, క్వాంటం టెక్నాలజీలు ఇప్పుడు రియాలిటీలోకి వచ్చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. విజయవాడ ఏ కన్వెన్షన్?లో ఇవాళ జరిగిన బీఎస్ఎన్ఎల్?4జీ సేవల ప్రారంభోత్సవంలో ఆయన ప్రసంగించారు. బీఎస్ ఎన్ఎల్ నుంచి ఇంకా కొత్త, ఆలోచనలు, ఆవిష్కరణలు

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..




జనసేన శ్రేణులకు, అభిమానులకు పవన్ పిలుపు

- సహాయక చర్యల్లో పాల్గొని బాధితులకు ధైర్యం చెప్పాలని సూచన
- హైదరాబాద్ సహా తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయని వెల్లడి
- మూసీ ఉద్ధృతితో ఎంజీబీఎస్ పరిసరాలు నీట మునిగాయని ఆవేదన
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలు చేపట్టిందన్న పవన్
- ప్రజలు ప్రభుత్వ, వాతావరణ శాఖ హెచ్చరికలు పాటించాలని విజ్ఞప్తి

2లో

తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందిం చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని, బాధితులకు మిగతా..2లో

## మహిళలకు ఇకపై ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం




- 'స్త్రీ శక్తి' పథకాన్ని త్వరలో పట్టణాలు, గ్రామాల మధ్య నడిచే ఎలక్ట్రిక్ ఏసీ బస్సులకు విస్తరించాలని APSRTC నిర్ణయం.
- మహిళా ప్రయాణీకుల డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 1,050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను సేవలోకి తీసుకురానున్నట్లు ఆర్టీసీ ఎండీ ప్రకటన.
- బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, సీట్ల వంటి సౌకర్యాలను మెరుగుపరచడానికి కార్యాచరణ అమలు.
- ఘాట్ రోడ్ల సర్వీసుల్లోనూ పథకం అమలుకి బస్సుల పర్యవేక్షణకు ట్రాకింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు.

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. ఈ పథకం అమలు నిరంతరం సమీక్షిస్తోంది. రికార్డు స్థాయిలో మహిళలు ఈ పథకం సద్వినియోగం చేసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళల నుంచి వస్తున్న స్పందన మేరకు తాజా గా మిగతా..2లో

## బరేలీలో రాళ్ల దాడి..

## 1700 మందిపై కేసు.. మత గురువు నిర్బంధం

ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో నిన్న ప్రార్థనల అనంతరం చెలరేగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ నిరసనలకు పిలుపునిచ్చిన స్థానిక మత గురువు, ఇత్తెహాద్-ఎ-మిల్లత్ కౌన్సిల్ చీఫ్ అయిన తౌకీర్ రజాను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. 'ఐ లవ్ ముహమ్మద్' ప్రచారానికి మద్దతుగా ఆయన చేసిన ఓ వీడియో పిలుపుతో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసినట్లు అధికారులు తెలిపారు. ఓ పోస్టర్ వివాదం నేపథ్యంలో గత కొన్ని వారాలుగా చెలరేగుతున్న ఆందోళనల్లో భాగంగా శుక్రవారం బరేలీలో భారీ ప్రదర్శన చేపట్టారు. అయితే, ఈ ర్యాలీ కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. నిరసనకారులు పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడటంతో, వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఈ ఘర్షణలో సుమారు 10 మంది పోలీసు సిబ్బందికి గాయాలైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనల తర్వాత తౌకీర్ రజా ఇంటి వద్ద భారీ సంఖ్యలో జనం గుమిగూడి నినాదాలు చేశారు. దీంతో శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ హింసాత్మక ఘటనలకు సంబంధించి ఇప్పటివరకు ఏనిమిది మందిని అరెస్ట్ చేయగా, 50 మందికి పైగా అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, పోలీసులపై దాడి, అల్లర్లకు పాల్పడటం వంటి సెక్షన్ల కింద మొత్తం 1700 మంది గుర్తు తెలియని వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు, సాధారణ జనజీవనానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు స్థానిక యంత్రాంగాన్ని ఆదేశించారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇలాంటి ప్రదర్శనలే జరిగినట్లు సమాచారం.

## పండక్కి ఊరెళ్లేదెలా?.. ప్రైవేటు ట్రావెల్స్ ఛార్జీల మోత!

దసరా పండగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు ప్రైవేటు ట్రావెల్స్ నిర్వాహకులు చుక్కలు చూపిస్తున్నారు. పండగ రద్దీని అవకాశంగా మలుచుకుని టికెట్ ధరలను అడ్డూ అదుపూ లేకుండా పెంచేస్తున్నారు. సాధారణ రోజులతో పోలిస్తే ఛార్జీలు రెండు నుంచి మూడు రెట్లు అధికంగా ఉండటంతో ప్రయాణికుల జేబులకు భారీగా చిల్లు పడుతోంది. కొన్ని మార్గాల్లో అయితే బస్సు ఛార్జీలు ఏకంగా విమాన టికెట్ల ధరలతో పోటీ పడుతుండటం గమనార్హం. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లేందుకు అక్టోబరు 1న విమాన టికెట్ ధర రూ.4000 నుంచి రూ.4200 మధ్య ఉండగా, అదే రోజున ఏసీ స్లీపర్ బస్సుల్లో రూ.3800 నుంచి రూ.4000 వరకు వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రూ.1200 వరకు ఉండే రైలు థర్డ్ ఏసీ ఛార్జీతో పోలిస్తే ఇది దాదాపు మూడింతలు అధికం. ఇక నాన్-ఏసీ బస్సుల్లోనూ రూ.2,700 వరకు వసూలు చేస్తుండటంతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం విశాఖకే కాకుండా విజయవాడ, కాకినాడ, రాజమహేంద్రవరం, తిరుపతి, కడప వంటి ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. సాధారణ రోజుల్లో రూ.600 ఉండే కడప టికెట్ ధరను రెట్టింపు చేశారు. పండగ సీజన్‌లో రైళ్లన్నీ రెండు నెలల ముందే పూర్తిగా నిండిపోవడం, ఆర్టీసీ నడిపే ప్రత్యేక బస్సులు డిమాండ్‌కు సరిపడా లేకపోవడంతో ప్రయాణికులకు ప్రైవేటు బస్సులే దిక్కవుతున్నాయి. ఈ బలహీనతను ఆసరాగా చేసుకుంటున్న ప్రైవేటు ఆపరేటర్లు, డిమాండ్‌ను బట్టి ఎప్పటికప్పుడు ధరలను పెంచుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ముందే టికెట్ బుక్ చేసుకున్నా, చివరి నిమిషంలో ప్రయత్నించినా అధిక ఛార్జీల భారం తప్పడం లేదు.

ఆర్టీసీ ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు

మరోవైపు, పండగ వేళ నడిపే ప్రత్యేక బస్సులపై సాధారణ ఛార్జీల కన్నా 50 శాతం అదనంగా వసూలు చేసేందుకు ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతివ్వడం ప్రైవేటు ఆపరేటర్లకు మరింత కలిసొచ్చింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్టీసీనే ధరలు పెంచుతున్నప్పుడు తాము పెంచడంలో తప్పేముందన్న ధోరణితో వారు వ్యవహరిస్తున్నారు. సామర్థ్య ధృవీకరణ, బీమా వంటి నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై కేసులు నమోదు చేస్తున్న రవాణా శాఖ అధికారులు, అధిక ఛార్జీల వసూళ్లపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## ఉగ్రవాదాన్ని కీర్తించడమే మీ పని..

## ఐరాసలో పాక్‌ను ఏకిపారేసిన భారత్

ఐక్యరాజ్యసమితి వేదికగా పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలపై భారత్ తీవ్రస్థాయిలో మండిపడింది. పాక్ ప్రధాని ప్రసంగం ఓ 'అసంబద్ధమైన నాటకం' అని, ఉగ్రవాదాన్ని కీర్తించడం వారి విదేశాంగ విధానంలో భాగమని భారత్ ఘాటుగా బదులిచ్చింది. శుక్రవారం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని, సింధు జలాల ఒప్పందాన్ని ప్రస్తావించారు. కశ్మీర్ ప్రజల స్వీయ నిర్ణయాధికారానికి తమ మద్దతు ఉంటుందని, ఐరాస ఆధ్వర్యంలో నిష్పక్షిక ప్రజాభిప్రాయ సేకరణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. సింధు జలాల ఒప్పందాన్ని భారత్ ఉల్లంఘించడం యుద్ధ చర్యతో సమానమని హెచ్చరించారు. పాక్ ప్రధాని ప్రసంగం అనంతరం భారత్ తన 'రైట్ ఆఫ్ రిప్లై' హక్కును వినియోగించుకుంది. భారత దౌత్యవేత్త పెటల్ గహ్లోత్ మాట్లాడుతూ పాక్ వాదనలను తీవ్రంగా తిప్పికొట్టారు. "ఈ సభ ఉదయం పాకిస్థాన్ ప్రధాని నుంచి ఓ హాస్యాస్పద నాటకాన్ని చూసింది. వారి విదేశాంగ విధానంలో కీలకమైన ఉగ్రవాదాన్ని ఆయన మరోసారి కీర్తించారు. కానీ, ఎన్ని నాటకాలు ఆడినా, ఎన్ని అబద్ధాలు చెప్పినా నిజాలను దాచలేరు" అని ఆమె స్పష్టం చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 25న జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన మారణకాండకు బాధ్యత వహించకుండా, పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ 'రెసిస్టెన్స్ ఫ్రంట్'ను ఐరాస భద్రతా మండలిలో పాకిస్థాన్ కాపాడిందని గహ్లోత్ గుర్తుచేశారు. "ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడంలో, ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించడంలో పాకిస్థాన్‌కు సుదీర్ఘ చరిత్ర ఉంది. ఒసామా బిన్ లాడెన్‌ను దశాబ్దకాలం పాటు తమ దేశంలో దాచిపెట్టి, ఉగ్రవాదంపై పోరాటంలో భాగస్వామిగా నటించిన దేశం అది. తమ దేశంలో ఉగ్రవాద శిబిరాలు నడుపుతున్నామని వారి మంత్రులే ఇటీవల అంగీకరించారు. ఇప్పుడు ఆ దేశ ప్రధాని స్థాయిలోనూ అదే ద్వంద్వ నీతి కొనసాగడంలో ఆశ్చర్యం లేదు" అని ఆమె అన్నారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో 26 మంది పౌరులు ఉగ్రదాడిలో మరణించిన తర్వాత, 1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో కుదిరిన సింధు జలాల ఒప్పందంలో భాగస్వామ్యాన్ని భారత్ తాత్కాలికంగా నిలిపివేసింది. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపే వరకు ఈ ఒప్పందాన్ని పునరుద్ధరించేది లేదని భారత్ స్పష్టమైన వైఖరితో ఉంది.

## హైదరాబాద్ వరద బాధితులకు అండగా నిలవండి..

మొదటి పేజి తరువాయి

అండగా నిలవాలని తెలంగాణ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లో మూసీ నదికి వరద పోటెత్తడంతో మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) సహా లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో వరద బాధితులకు మనోధైర్యం కల్పించడం అత్యవసరమని ఆయన అన్నారు. జనసేన శ్రేణులు తక్షణమే స్పందించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. బాధిత ఒకుల అవసరమైన సహాయాన్ని అందిస్తూ వారికి ధైర్యం చెప్పాలని సూచించారు. ఇదే సమయంలో, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సహాయక చర్యలను ముమ్మరంగా చేపట్టిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం చేస్తున్న సహాయక కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా జనసైనికులు తమ వంతు సాయం అందించాలన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం జారీ చేసే సూచనలతో పాటు వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఇంటింటికీ బాకీ కార్డు పంపిస్తాం..

మొదటి పేజి తరువాయి



ఈ మేరకు శనివారం పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ లో కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు నిలదీసి తమ బాకీని వసూలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్డును తెలంగాణలోని ఇంటింటికీ చేరుస్తామని చెప్పారు. తప్పుడు హామీలను చేసిన నరేెనకాడబోమని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలందరికీ గుర్తుచేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, శ్రీనివాస్ గౌడ్, స్వామి గౌడ్, పద్మారావు గౌడ్, మధుసూదనాచారి, జగదీశ్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి కటింగ్ మాస్టర్: హరీశ్

రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు రజినీకాంత్ లా.. అధికారంలోకి వచ్చాక గజినీకాంత్ లాగా మారిపోయాడని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ఆయన చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి కాదు, కటింగ్ మాస్టర్ రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులకు రిబ్బన్ కటింగ్ లు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నాడని, అదే సమయంలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన పలు మంచి పథకాలను కట్ చేశాడని హరీశ్ రావు ఆరోపించారు.

బాకీ కార్డులో ఏమున్నాయంటే..

మహిళలకు రూ.2500 హామీ కింద ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు పెన్షన్ నెలకు రూ.4 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, వికలాంగులకు పెన్షన్ రూ.6 వేల హామీ కింద ఒక్కొక్కరికి రూ.44 వేలు, షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి కింద అదనంగా పెళ్లికూతురుకు తులం బంగారం, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీ, విద్యా భరోసా కార్డ్ కింద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్లు బీఆర్ఎస్ నేతలు ఈ బాకీ కార్డులో ఆరోపించారు.

# రియాలిటీలోకి ఏఐ, క్వాంటం టెక్నాలజీ

మొదటి పేజి తరువాయి

నడిపించే నాయకుడు లేక ఇన్నాళ్లు దేశం అవస్థపడిందని, ప్రధాని మోడీ ఇప్పుడు సరైన నేత, సరైన స్థానంలో ఉన్నారని కొనియాడారు. అందుకే స్వదేశీ 4 జీ నెట్వర్క్ లాంటి మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. 1995 నుంచి దేశం టెక్నాలజీ పరంగా, సమాచార సాంకేతిక అంశాల్లో ముందుకు వెళ్లాలన్నది తన కల అన్నారు. గతంలో టెలికాం రంగంలో తాను ఇచ్చిన నివేదికతో ఇప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. కమ్యూనికేషన్ నెట్వర్క్‌లో దేశంలో బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు ఓ శక్తివంతమైన సంస్థగా అభివర్ణించారు. ప్రస్తుతం 1 బిలియన్ సబ్ స్క్రైబర్లు బీఎస్ఎన్ఎల్‌కు ఉన్నారని చెప్పారు. భారత్ లో తయారు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ వంద దేశాల్లోని వారిని కాపాడిందన్నారు. ఆ సమయంలోనే తీసుకువచ్చిన యూపీఐ డిజిటల్ పేమెంట్స్ విధానం ఇప్పుడు ఫ్రాన్స్, సింగపూర్ లాంటి దేశాల్లోనూ వాడుతున్నారని తెలిపారు. భారత్ తయారు చేసిన ఉత్పత్తులను విదేశాలు వినియోగిస్తున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం నాలెడ్జి ఎకానమీ దశలో ఉన్నామని పేర్కొన్నారు. ఏపీలో మొబైల్ ఫోన్ ద్వారా 735 పౌరసేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నామని చెప్పారు. ఇది కేవలం 4జీ లాంటి సేవల ద్వారానే సాధ్యమైందని తెలిపారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలో తయారైన సెల్ ఫోన్లు ప్రపంచ దేశాలు వాడుతున్నాయని పేర్కొన్నారు. 14.30 లక్షల పైచిలుకు డ్వాక్రా గ్రూపు మహిళలు స్మార్ట్ ఫోన్లు వినియోగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ ఫోన్ కారణంగా ఆర్థిక పరిస్థితులు, జీవన ప్రమాణాలు పెరిగాయని చెప్పారు.

2030 నాటికి 6జీ సేవలు

2030 నాటికి 6జి కూడా అందుబాటులోకి వచ్చేస్తుందని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 1 లక్ష 4జీ సైట్లను ఏర్పాటు చేసి 4 పెటా బైట్ల డేటాను రోజూ అందించేలా చేయటం అభినందనీయమన్నారు. మొత్తం 26,707 మారుమూల గ్రామాలను 4జీ టెక్నాలజీతో అనుసంధానించటం దేశప్రగతికి మరో కీలకమైన ముందడుగు అవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ 4 జీ నెట్వర్క్ ప్రారంభించుకోవటం ఓ చారిత్రాత్మక దినమని చెప్పారు. 4జీ స్టాక్‌ను దేశీయంగా తయారు చేసే అతితక్కువ దేశాల్లో భారత్ ఒకటిగా మారిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా బీఎస్ఎన్ఎల్‌కు ప్రధాని మోడీ అదనపు నిధులు కేటాయించి శక్తివంతంగా తయారు చేశారని కొనియాడారు. ప్రధాని సూచిస్తే డిజిటల్?కరెన్సీపై రిపోర్టు ఇచ్చామని గుర్తు చేశారు. 2026 జనవరి నాటికి క్వాంటం వ్యాలీని అందుబాటులోకి తెస్తామని స్పష్టం చేశారు. రకరకాల యాప్స్ ద్వారా 90 శాతం విదేశీ కంపెనీలకు డబ్బు చెల్లిస్తున్నామని, ఈ పరిస్థితి ఇక మారాలని తెలిపారు.

## హెచ్-1బీ వీసా.. కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్..

## ఇదే వీసాతో ఎదిగిన మస్క్, సత్య నాదెళ్ల, పిచాయ్

మొదటి పేజి తరువాయి

ెప్టెంబర్ 21న ప్రకటన విడుదల చేశారు. గతంలో కేవలం 2,000 నుంచి 5,000 డాలర్ల మధ్య ఉన్న ఈ ఫీజును ఇంత భారీగా పెంచడం టెక్ పరిశ్రమలో, వలసదారుల వర్గాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ నిర్ణయం... ప్రపంచ టెక్ రంగాన్ని ఏలుతున్న ఎలాన్ మస్క్, సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్ వంటి దిగ్గజాలు సైతం ఒకప్పుడు ఇదే వీసాపై ఆధారపడి అమెరికాలో తమ ప్రస్థానాన్ని ప్రారంభించారన్న వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. అమెరికా సాంకేతిక ఆధిపత్యానికి పునాదులు వేసిన ఈ వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఇది మానవతా సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించింది. అయితే, ఈ నిర్ణయం అమెరికా టెక్ పరిశ్రమపై దీర్ఘకాలంలో ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమెరికా పౌరసత్వం, వలస సేవల గణాంకాల ప్రకారం, ఆమోదం పొందిన మొత్తం హెచ్-1బీ దరఖాస్తులలో 71 శాతం భారతీయులే ఉన్నారు. ఇప్పుడు ఈ కొత్త ఫీజు విధానం వల్ల చిన్న, మధ్య తరహా టెక్ కంపెనీలు విదేశీ ప్రతిభను ఆకర్షించడం దాదాపు అసాధ్యంగా మారనుంది. కేవలం అతిపెద్ద టెక్ కంపెనీలు మాత్రమే ఈ భారాన్ని మోయగలవు. ఇది ఆవిష్కరణల వేగాన్ని తగ్గించడమే కాకుండా, అమెరికాలో నైపుణ్యాల కొరతకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందరో భారతీయ విద్యార్థులు అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించి, ఆ తర్వాత హెచ్-1బీ వీసా ద్వారా అక్కడే స్థిరపడాలని కలలు కంటారు. ఈ నిర్ణయం వారి ఆశలపై నీళ్లు చల్లినట్టయింది.

టెక్ దిగ్గజాలను నిలబెట్టిన హెచ్-1బీ వీసా:

నేడు ప్రపంచ సాంకేతిక రంగాన్ని శాసిస్తున్న ముగ్గురు కీలక వ్యక్తులు తమ కెరీర్ తొలినాళ్లలో హెచ్-1బీ వీసాపైనే ఆధారపడటం గమనార్హం. ఈ వీసా కార్యక్రమం అమెరికాకు ఎంతటి మేధో సంపత్తిని అందించిందో చెప్పడానికి వారి విజయగాథలే నిదర్శనం.

ఎలాన్ మస్క్: ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించే అవకాశం ఉన్న ఎలాన్ మస్క్.. టెస్లా, స్పేస్‌ఎక్స్, న్యూరాలింక్, ఎక్స్ కార్ప్ వంటి విప్లవాత్మక కంపెనీలను నిర్మించారు. ఆయన ప్రపంచ నలుమూలల నుంచి అత్యుత్తమ టెక్ నిపుణులను తన కంపెనీలలో నియమించుకున్నారు. మస్క్ తొలుత జే-1 ఎక్స్ఛేంజ్ వీసాపై అమెరికాలోకి ప్రవేశించి, ఆ తర్వాత తన విద్య, వ్యాపార కార్యకలాపాల కోసం హెచ్-1బీ వీసాకు మారారు. ఈ వీసా ప్రాముఖ్యత గురించి ఆయన గతంలో గట్టిగా వాదించారు. డిసెంబర్ 28న ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ, "స్పేస్‌ఎక్స్, టెస్లాతో పాటు అమెరికాను బలోపేతం చేసిన వందలాది కంపెనీలను నిర్మించిన ఎందరో కీలక వ్యక్తులతో పాటు నేను కూడా అమెరికాలో ఉండటానికి కారణం హెచ్-1బీ వీసానే" అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ విషయంపై తీవ్ర పదజాలంతో స్పందిస్తూ, "ఈ అంశంపై నేను ఊహించని స్థాయిలో యుద్ధం చేస్తాను" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. సత్య నాదెళ్ల: మైక్రోసాఫ్ట్ సీఈఓగా కంపెనీని కొత్త శిఖరాలకు చేర్చిన సత్య నాదెళ్ల, 1990లలో తన కెరీర్‌ను హెచ్-1బీ వీసా కిందనే ప్రారంభించారు. ప్రపంచ ప్రతిభను ఆకర్షించడానికి ఈ కార్యక్రమం ఎంత ముఖ్యమో ఆయన పలుమార్లు నొక్కిచెప్పారు. ఆవిష్కరణలు, ఆర్థిక వృద్ధికి ఇది అత్యంత కీలకమని, హెచ్-1బీ కేవలం ఒక వ్యక్తికి ఉద్యోగం కల్పించే వీసా మాత్రమే కాదని, అది అమెరికా ఆర్థిక వ్యవస్థకు, దాని రీరీద్వారా ప్రపంచ ఆధిపత్యానికి ఎంతగానో దోహదపడుతుందని ఆయన విశ్వసిస్తారు. సుందర్ పిచాయ్: ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా అమెరికాకు అంతర్జాతీయ విద్యార్థిగా వచ్చి, ఆ తర్వాత హెచ్-1బీ వీసాకు మారారు. వలసదారుల హక్కుల కోసం, వారి అవకాశాల కోసం ఆయన నిరంతరం తన గళాన్ని వినిపిస్తూ ఉంటారు. జూన్ 23, 2020న, అప్పటి ట్రంప్ ప్రభుత్వం వలసదారుల వర్క్ వీసాలను నిలిపివేస్తూ జారీ చేసిన ప్రకటనపై ఆయన తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ఎక్స్‌లో ఆయన స్పందిస్తూ, "అమెరికా ఆర్థిక విజయంలో వలసలు అపారమైన సహకారం అందించాయి. టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామిగా నిలబెట్టాయి. అలాగే గూగుల్ ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి కూడా అవే కారణం. తాజా ప్రకటన నన్ను నిరాశపరిచింది. మేము వలసదారులకు అండగా నిలుస్తాము, అందరికీ అవకాశాలను విస్తరించేందుకు కృషి చేస్తాము" అని పేర్కొన్నారు. పిచాయ్ నాయకత్వంలో గూగుల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్, పిక్సెల్ ఫోన్లు వంటి హార్డ్‌వేర్ రంగాలలో అద్భుతమైన ఆవిష్కరణలు చేసింది. ఈ విజయాల వెనుక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన ఉద్యోగుల కృషి ఉందని ఆయన పదేపదే చెబుతారు. కాగా, ఈ విషయంపై దౌత్యపరమైన మార్గాల్లో చర్చలు జరిపి, ఒక పరిష్కారం కనుగొనాలని భారత్ ప్రయత్నిస్తోంది.

## దేశవ్యాప్తంగా బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్..

## ప్రారంభించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

### ఏ క్షణమైనా స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ షెడ్యూల్..

## వెయిటింగ్ అంతా వాటి కోసమేనా?

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఎలక్షన్ నిర్వహణకు ఎక్సైజ్, పోలీస్, పంచాయతీరాజ్ శాఖల నివేదికలను ఎలక్షన్ కమిషన్ తీసుకుంది. మొదట ఎంపిటీసీ ఆ తర్వాత సర్పంచ్: మొదట ఎంపీటీసీ ఎన్నికలు ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని ఎస్ఈసీ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో నిర్వహించాలని భావిస్తుండగా రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వం నుంచి నివేదికలు అందిన వెంటనే నోటిఫికేషన్ షెడ్యూల్ రిలీజ్ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కరసత్తు వేగవంతం చేస్తోంది. ఇక కోర్టుల్లో కేసులను సైతం ఎన్నికల కమిషన్ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీసీ రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో కోర్టునుంచి ఆదేశాలు ఏమైనా వస్తే ఆమేరకు నిర్ణయం ఉండేలా ఎన్నికల సంఘం అధికారులు కసరత్తు చేస్తున్నారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీ లోపు స్థానిస సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. కానీ తాజా పరిణామాల నేపథ్యంలో ఈ గడువు లోపు ఎన్నికలు పూర్తి చేసే పరిస్థితి లేనందునా ఆలోపు నోటిఫికేషన్ షెడ్యూల్ అనౌన్స్ చేసి వచ్చే నెలాఖరులోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇటు రాష్ట్ర ప్రభుత్వం అటు ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు సమాచారం.

## ఏటీసీ ట్రైనింగ్ తో జర్మనీలో నెలకు రూ. 3.50 లక్షల వేతనం తీసుకునే వారు ఉన్నారు

మొదటి పేజి తరువాయి

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. యువతలో నైపుణ్యాలను పెంపొందించడం కోసం టాటా టెక్నాలజీస్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. వారి సహకారంతోనే ఐటీఐలను ఏటీసీలుగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. ఆటోమొబైల్ రంగంలో విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, కానీ పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలు యువతలో కొరవడ్డాయని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగులు లభించడం లేదని పలు కంపెనీలు చెబుతున్నాయని అన్నారు. రూ. 2,400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశామని, ఒక్కో కేంద్రంలో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారని తెలిపారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందుతున్న వారందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కేంద్రాల్లో శిక్షణ పొందే విద్యార్థులకు ప్రతి నెల రూ. 2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచనలో ఉన్నామని తెలిపారు. నిరుద్యోగుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన భవిష్యత్తును మారుస్తాయని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రోజుల్లో సాంకేతిక నైపుణ్యం తప్పనిసరి అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే పట్టుబడటం దురదృష్టకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. గంజాయికి బానిసలై విద్యార్థుల తల్లిదండ్రులకు బాధ కలిగించవద్దని హితవు పలికారు.

## మహిళలకు ఇకపై ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

మొదటి పేజి తరువాయి




**ఈ పథకం మరిన్ని బస్సులకు వర్తింప చేసేందుకు రంగం సిద్ధం అవుతోంది. ఈ మేరకు ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు కీలక ప్రకటన చేసారు. ఏపీలో స్త్రీ శక్తి పథకం కు ఆదరణ పెరుగుతోంది. పెద్ద సంఖ్యలో మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ప్రస్తుతం అయిదు కేటగిరీల బస్సుల్లోనే ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. తొలుత ఘాట్ రోడ్ల సర్వీసుల్లో అమలు చేయలేదు. ఆ తరువాత లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ మేరకు ఘాట్ రోడ్ల సర్వీసుల్లోనూ అమలు చేస్తున్నారు. ఉచిత ప్రయాణం బస్సులను గుర్తించేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. అదే విధంగా ఈ బస్సులకు ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. కాగా.. ఈ పథకం మరిన్ని బస్సులకు విస్తరించి అమలు చేయాలని నిర్ణయించినట్లు ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు. ఇప్పటివరకు సాధారణ సర్వీసుల్లో మాత్రమే అమలవుతున్న ఈ పథకాన్ని, త్వరలో ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లోనూ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో వినియోగిస్తున్న ఈ పథకం అమలుకు మరిన్ని నిర్ణయాలను తీసుకుంటున్నట్లు ఎండీ ద్వారకా తిరుమల రావు వివరించారు. పట్టణాలు, గ్రామాల మధ్య నడిచే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1,050 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను త్వరలోనే సేవలోకి తీసుకురాబోతున్నామని చెప్పారు. వీటిలో 300 తిరుపతికి, మిగిలిన 700 బస్సులు రాష్ట్రంలోని 13 ప్రాంతాలకు కేటాయించనున్నట్లు వివరించారు. స్త్రీశక్తి పథకం ప్రారంభమైనప్పటి నుండి ప్రతిరోజూ లక్షలాది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తున్నారని చెప్పారు. అదే సమయంలో ప్రయాణీకుల సదుపాయాలను పెంచుతున్నామని వివరించారు. పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అన్ని బస్టాండ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, కూర్చునే సీట్లు వంటి సదుపాయాలను మెరుగుపర్చేలా కార్యాచరణ అమలు చేస్తున్నామని వెల్లడించారు.**

# విద్యార్థులకు ఇకపై ప్రతి నెలా రూ.2,000 స్కాలర్‌షిప్

మొదటి పేజి తరువాయి

వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2034 నాటికి ఇక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ.. 2047కు మూడు మిలియన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ఆకాంక్షించారు. దేశంలో రెండున్న శాతంగా ఉన్న మనం 5 శాతం జీడీపీని దేశానికి అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 5 శాతం జీడీపీని 10 శాతానికి పెంచేందుకు తెలంగాణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం దావోస్ పర్యటనలో భాగంగా అక్కడ టాటా టెక్నాలజీస్ సంస్థతో చర్చలు జరిపామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు ఉన్నా.. యువతలో నైపుణ్యం లేదని విషయం తమ దృష్టి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ వచ్చాక చదువుతో పాటు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు ఆలోచన చేశామని అన్నారు. మంత్రివర్గ భేటీలో చర్చించి ఐటఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటరలుగా మార్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూపాయి ఖర్చు లేకుండా మొత్తం టాటా సంస్థనే భరించిందని అన్నారు. ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ పొందిన 90 శాతం మందికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. త్వరలో మరో 53 ఏటీసీలను పెడుతున్నాయని స్పష్టం చేశారు.

ఉద్యోగాలు రాక వ్యసనాలు..

నైపుణ్యం లేకుండా ఇంజినీరింగ్ పట్టా ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ యువతను పట్టించుకోకుండా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. యువతలో నైపుణ్యం ఉంటే దేశాలన్నీ మన మందు మోకరిల్లుతాయని కామెంట్ చేశారు. తలరాతలు మారలంటే చదువు ఒక్కటే మార్గమని.. అదరికీ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.

గంజాయి కేసులు పెరుగుతున్నాయి..

స్కిలు లేకపోవడంతో యువతకు ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, గంజాయి కేసులు పెరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గంజాయ అలవాటు నుంచి అమ్మకందారులుగా మారుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ఐటీఐలో చదివితే అప్రంటీస్‌గా తీసుకునే వారని అన్నారు. ఇక నుంచి యువతను ఆర్టీసీలో అప్రంటీస్‌లుగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి ఏటీసీ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తామని.. ట్రైనింగ్ తీసుకునే విద్యార్థికి ప్రతినెలా రూ.2 వేలు ఇస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# పలు అంశాలపై రాష్ట్ర మంత్రులతో చర్చించిన జంపన ప్రతాప్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం రసూల్‌పురా నారాయణ జోపిడి సంఘం వద్ద నిర్వహించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి....



**అక్షర విజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో స్థానిక కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి,మలి దశ ఉద్యమాల్లో తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడినటువంటి మహోన్నతమైన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈయన ఆశయ సాధన కోసం బీసీ,ఎస్సీ, ఎస్టీ బహుజన కులాల వారు అందరూ ఐక్యమై రాజ్యాధికారం కోసం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, అంకం చంద్రమౌళి, పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, లావుడియా భాష నాయక్, దామెర శాంసన్, రెడ్డి యాదయ్య,గడ్డం బిక్షమయ్య, అప్పం వీరయ్య, పెరికేటి శ్రీనివాసచారి , నల్లగాసు సత్తయ్యయాదవ్, భీమగొని శివ గౌడ్, సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదు

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయరాదు

## ధరూర్ సీఐ రఘురాం



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బ్రిడ్జిలపై నీళ్లు ప్రవహించేటప్పుడు దాటే ప్రయత్నాలు చేయరాదని ధారూర్ సిఐ రఘురాం సూచించారు. శనివారం ధారూర్ సిఐ రఘురాం మీడియాతో మాట్లాడుతూ,ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్, మైలారం,చింతకుంట, మోమిన్ కుర్ద్ గ్రామాల్లో బ్రిడ్జిపై నుంచి నీళ్లు ప్రవహిస్తున్నాయని అన్నారు. దీంతో రాకపోకలు నిలిపివేశామన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకి రాకూడదని అన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయనీ ,వాతావరణం శాఖ తెలుపుతుందన్నారు.ప్రజలు సహకరించాలని కోరారు. వాగుల, కుంటలు ,చెరువులు వద్ద సాహసాలు చేయరాదన్నారు.కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదని, ఏమైనా అత్యవసర సమయంలో 100 డైల్ లేదా 87126 70032 ఫోన్ నంబర్ కు కాల్ చెయ్యలని కోరారు.

# నిర్లక్ష్యంగా బైక్ నడపడం వల్ల ఓ నిండు ప్రాణం బలి..!

## చనిపోయిన తండ్రి కార్యక్రమం చూసుకుని వస్తుండగా ప్రమాదం

## బైకును నిర్లక్ష్యంగా నడపడం వల్లనే నా భర్త చనిపోయాడు



**అక్షర విజేత ఉమ్మడి గోపాల్పేట్:** నిత్యం రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు ఎక్కువ కావడంతో పోలీసులు పలుమార్లు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎన్ని సూచనలు, సలహాలు ఇచ్చిన కూడా వాహనదారులు వాటిని పెడచెవిన పెడుతున్నారు. ఎలిమెంట్ ధరించకపోవడంతో ఓ ప్రాణం బలి అయిన ఘటన వనపర్తి జిల్లా గోపాల్పేట్ మండల పరిధిలోని శనివారం తాడిపర్తి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన ఏటవాళి రవి (27) భార్య ఏటవలి జ్యోతి (25) వీరు ప్రస్తుతం వనపర్తి జిల్లా కేంద్రంలో ఉంటూ మేస్త్రి పని చేస్తూ ఉంటారు. రవి తండ్రి అయిన ఏటవాళి కాశన్న(35) మూడు రోజుల క్రితం చనిపోవడం జరిగింది. ఆ కార్యక్రమం చూసుకొని తిరిగి వనపర్తికి వెళ్తున్న సమయంలో తాడిపర్తి దగ్గర తన యాక్టివా బైక్ %ూా 22 ూా%5951 అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనడం ద్వారా తలకు అలాగే ఎడమ కాలికి బలమైన గాయాలు కావడంతో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా అప్పటికే చనిపోయాడు అని డాక్టర్లు నిర్ధారించారు. తన భర్త నిర్లక్ష్యంగా బైక్ నడిపి చెట్టుకు ఢీకొనడం వల్ల తలకు అలాగే కాలుకు గాయాలు అవడంతో చనిపోయాడని భార్య ఏటవాలి జ్యోతి ఫిర్యాదు చేయడం జరిగింది. అని కేస్ చేసి పోస్టుమార్టం అనంతరం మృతుడిని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది అని గోపాల్పేట ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు.

# అత్యవసరమైతే తప్ప బయటకి రాకూడదు

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయరాదు

## శివారెడ్డి పెట్ వాసి, ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** బ్రిడ్జిలపై నీళ్లు ప్రవహించేటప్పుడు దాటే ప్రయత్నాలు చేయరాదని శివారెడ్డి పెట్ వాసి ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ సూచించారు. శనివారం శివారెడ్డి పెట్ నివాసి, ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్ మీడియాతో మాట్లాడుతూ,అత్యవసరం అయితే తప్ప బయటకి రాకూడదని అన్నారు. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయనీ , వాతావరణం శాఖ తెలుపుతుందన్నారు.ప్రజలు సహకరించాలని, వాగులు, కుంటలు ,చెరువులు వద్ద సాహసాలు చేయరాదన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలన్నారు. ఎవరు కూడా చేపల వేటకు వెళ్లరాదని అన్నారు.

# హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వరరావుకు స్వాగతం పలికి వినతి పత్రం అందజేసిన వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలి బసవరాజు, సభ్యులు




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జస్టిస్ రాజేశ్వరరావుని శనివారం మధ్యాహ్నం 12 గంటలకి హరిత రిసార్ట్ అనంతగిరి లో గాడ్ ఆఫ్ హానర్ తో పూల పుష్పగుచ్ఛం అందజేసి వికారాబాద్ జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలి బసవరాజు, సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నూలు బసవరాజు, అసోసియేషన్ సభ్యులు, వికారాబాద్ జిల్లా కేంద్రంలో అదనపు సీనియర్ సివిల్ కోర్టు,జూనియర్ సివిల్ కోర్టు, నూతనంగా శాంక్షన్ అయినటువంటి బిల్డింగు సత్వరమే మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోబార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి వెంకట్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ పి. ఆనంద్, సీనియర్ న్యాయవాదులు చౌదరి యాదవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి లవకుమార్, గవర్నమెంట్ జిపి శ్రీనివాసరావు, రమేష్ కుమార్, పరమేష్, నర్సింలు, అనంతయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా ఈ ఉత్సవాలు జరిపారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ అంకిత్, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. కేవలం తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నర్సయ్య, పద్మశాలి, బీసీ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మ జిల్లా వాసి కి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ నుండి పి. హెచ్.డి. (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టా




**అక్షర విజేత వైరా :-** డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల విద్యా ప్రయాణం విభిన్న సంస్థలలో స్థిరమైన నైపుణ్యంతో గుర్తించబడింది. ఈ ప్రయాణానికి పునాది తెలంగాణ స్థానిక విద్యా వ్యవస్థలో ప్రారంభమైంది, 1 నుండి 10 తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్ పి ఎచ్ ఎస్), సిరిపురం (కేజీ), వైరా మండలం మరియు ఖమ్మం డీస్టిక్, తెలంగాణ రాష్ట్రంలోని వైరా మండల్‌లో విద్యనభ్యసించారు. డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల తరువాత ఖమ్మంలోని వాజిర్ సుల్తాన్ కళాశాల నుండి అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (బి.టెక్) పొందారు, ఉన్నత ఇంజనీరింగ్ అధ్యయనాలకు పునాది వేశారు. దీని తరువాత పశ్చిమ బెంగాల్‌లోని ప్రఖ్యాత ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఖరగ్‌పూర్ (ఐ ఐ టి -కె జీపీ) నుండి ప్రతిష్టాత్మక పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ (ఎమ్.టెక్) పొందారు, అక్కడ డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల టెలికమ్యూనికేషన్ సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో ప్రత్యేకత పొందారు. చివరి దశ, పిహెచ్‌డి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ), వరంగల్‌లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) నుండి ప్రొఫెసర్ అమర ప్రకాశ రావు మార్గదర్శకత్వంలో స్మార్ట్ యాంటెన్నా బీమ్‌ఫార్మింగ్ మరియు ఆప్టిమైజేషన్ టెక్నిక్స్ రంగంలో పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ సాంకేతిక సంస్థ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) వరంగల్‌లో "ఇన్వెస్టిగేషన్స్ ఆన్ మల్టీ-స్ట్రక్చర్డ్ యాంటెన్నా అర్రేస్ ఫర్ ఆప్టిమైజ్డ్ బీమ్‌ఫార్మింగ్ ఇన్ వైర్‌లెస్ కమ్యూనికేషన్స్" లో ఆయన పరిశోధన చేశారు. విద్యాపరమైన విజయాలకు మించి, డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల ఈ రంగానికి 13 సంవత్సరాలకు పైగా గొప్ప బోధనా అనుభవాన్ని తెచ్చిపెట్టారు. ఈ విస్తృత పదవీకాలంలో డాక్టర్ నాగేశ్వర్ రావు తడికమల్ల యువ ఇంజనీరింగ్ మనస్సులను పెంపొందించడంలో చురుకుగా పాల్గొనడం, వివిధ సంస్థలలో పాఠ్యాంశాల అభివృద్ధి, పరిశోధన మార్గదర్శకత్వం మరియు సంస్థాగత వృద్ధికి గణనీయంగా దోహదపడటం చూశారు. ప్రస్తుతం ఆయన తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయం అయినటువంటి అనురాగ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తన పరిశోధనా రంగంలో అనేక పరిశోధనా వ్యాసాలను ప్రఖ్యాత పత్రికలలో ప్రచురించారు. ఇంకా అయన రీసెర్చ్ ఫ్యూచర్ లో కొనసాగాలని వారి శ్రేలోబిలాషు మరియు వారి గురువులు ఇంకా కుటుంబ సభ్యులు డాక్టర్. నాగేశ్వర్ రావు తడికమల్ల కి మంచి ఆరోగ్యం ఇవ్వాలి అని ఆ దేవుడిని కోరుతున్నారు. అనేక ఆటంకాలను, ఆరోగ్యపరమైన సమస్యలను, మరియు ఆర్థిక ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని, డా. నాగేశ్వర రావు తాడికమళ్ళ చిట్టచివరికి తమ ప్రతిష్మాత్మక పీహెచ్.డి. (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పట్టాను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన పరిశోధనా పరిశోధన భవిష్యత్తులోనూ కొనసాగాలని, డా. నాగేశ్వర రావు తాడికమళ్ళ కి మంచి ఆయురారోగ్యాల తో ఉండాలని ఆయన శ్రేయోభిలాషులు, గురువులు, మరియు కుటుంబ సభ్యులు ఆ భగవంతుడిని కోరుకుంటున్నారు. భవిష్యత్తులో అతను ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో పని చెయ్యాలి అని అయన కోరిక.

# ఆధునిక యుగంలో చదువు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే ఉద్యోగాలు




## రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత.

## వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా ప్రస్తుత ఆధునిక యుగంలో చదువుతో పాటు సాంకేతిక నైపుణ్యం ఉంటేనే యువతకు ఉద్యోగాలు లభిస్తాయని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మల్లేపల్లి హైదరాబాద్ ఐ.టి.ఐ కళాశాల ప్రాంగణం నుండి నాలుగు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లతోపాటు రాష్ట్రంలోని 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వర్చువల్ గా ప్రారంభించారు. వనపర్తి లోని నాగవరం శివారులో ఐటిఐ కళాశాల ప్రక్కన రూపాయలు 6.76 కోట్ల వ్యయంతో కొత్తగా నిర్మించిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సైతం ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభోత్సవం చేశారు.వనపర్తి జిల్లాకు సంబంధించిన ఎ.టి.సి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు తూడి మెగారెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ .రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని దానితో పాటుగా సాంకేతికపరంగా విద్యార్థులకు నైపుణ్య శిక్షణ కల్పించి ఉపాధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు రూపాయలు 45.15 కోట్ల నిధులు ఖర్చవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం 6.76 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మిగతా నిధులు మొత్తం టాటా సంస్థ వారు భరిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలు పాస్ అయితే ఉద్యోగాలు రావడం లేదని గ్రహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి టాటా సంస్థ వారితో మాట్లాడి పరిశ్రమలలో అవసరమైన సాంకేతిక నైపుణ్యాన్ని శిక్షణ ద్వారా విద్యార్థులకు అందించి పరిశ్రమలలో ఉపాధి పొందే విధంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలోని విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చదువుకొని మంచి పరిశ్రమల్లో ఉద్యోగాలు పొందాలని విద్యార్థులకు సూచించారు.మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి వెయ్యి కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి నిధులు మంజూరు చేశారని అవి ప్రస్తుతం టెండర్లు పూర్తి అయినందున త్వరలోనే పనులు.ప్రారంభమవుతాయని తెలియజేశారు. చదువుకున్న నిరుద్యోగులకు వారి విద్యా, సాంకేతిక అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ప్రభుత్వం డిట్ అనే పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలోని నిరుద్యోగులు డీట్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకొని లబ్ధిపొందాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో టాటా సంస్థ వారితో సమన్వయం చేసుకొని సంవత్సర కాల వ్యవధిలోనే మల్లెపల్లిలో 4, రాష్ట్ర వ్యాప్తంగా 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ప్రారంభోత్సవం చేసినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేవలం థియరీ కొంత ప్రాక్టికల్ చదువులతో డిగ్రీలు పూర్తి చేస్తే ఉద్యోగాలు రావడంలేదని అందుకే టాటా సంస్థ వారితో ఒప్పందం చేసుకొని అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆయా పరిశ్రమలలో ఉద్యోగులకు అవసరమైనటువంటి సాంకేతిక నైపుణ్యత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో శిక్షణ ఇచ్చి కోర్సు పూర్తయ్యాక టాటా వారే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని అన్నారు. విద్యార్థులకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో సీటు దొరికితే చదువు పూర్తి కాగానే ఉద్యోగం దొరికినట్లేనని విద్యార్థులకు భరోసా కల్పించారు. వనపర్తి జిల్లాకు త్వరలోనే ఇంజనీరింగ్ కళాశాల సైతం మంజూరు కాబోతుందని, జిల్లాలోని విద్యార్థులు మంచి చదువులు చదువుకొని వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో సీట్లు పొందిన విద్యార్థులకు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు తన శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు దాదాపు 40 కోట్లు ఖర్చవుతుందని అందులో రాష్ట్ర ప్రభుత్వం పది శాతం నిధులు మంజూరు చేసి మిగిలిన 90 శాతం టాటా సంస్థ వారు ఖర్చు చేసి అన్ని ఆధునిక సాంకేతిక యంత్రాలు, పనిముట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో ఆటోమేషన్, ఎలక్ట్రికల్ వెహికల్, రోబోటిక్ వంటి ఆధునిక కోర్సులు ఉన్నాయని, జిల్లాలోని విద్యార్థులు ఈ ఎ.టి.సి సెంటరు ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎ.టి.సి సెంటర్లో ఈ విద్యా సంవత్సరంలో 176 సీట్లు ఉన్నాయని, వచ్చే సంవత్సరం సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. జిల్లాలోని విద్యార్థులు సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది ఉద్యోగాలు పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లో చేరిన విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు.మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత మండపాల తనిఖీలు నిర్వహించిన పోలీస్ కమిషనం

## నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతీ దుర్గామాత మండలి వద్ద ఉదయం, రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్లను మండలి వద్ద ఉండేలా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సూచించారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని దుర్గ మాత నవరాత్రి మండపాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మండపం వద్ద ఏర్పాటు చేసినటువంటి పాయింట్ బుక్ లను తనిఖీ చేసి పాయింట్ బుక్కులో నమోదు చేయబడినటువంటి నిబంధనలో ప్రతి ఒక్కరు తూ.చా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండపం పైన పాలిథిన్ కవర్స్ ఉపయోగించాలని, మండపం వద్ద విధ్యుత్ తీగలతో జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. మండపాల వద్ద ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూసుకోవాలని, మండళ్ల వద్ద సందర్శించే మహిళలపై యువతులపై " ఈవ్ టీజింగ్ " జరుగకుండా చూడాలని, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా డి.జె/డి.జె మిక్సర్స్/హై ఫిడిలిటి (హై ఫై) సౌండ్ సిస్టమ్ ఇక్విప్మెంటు విషయంలో చాలా జాగ్రతలు వహించాలని తెలిపారు. అలాగే నిర్వాహకులు భక్తులు పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతీ దుర్గామాత మండలి వద్ద ఉదయం వేళలో రాత్రి వేళలో ఇద్దరూ లేదా ముగ్గురికి తక్కువ కాకుండా తమ కమిటీ మెంబర్లను మండలి వద్ద ఏర్పాటు



చేసుకోవాలని, పోలీస్ వారు చెకింగ్ కు వచ్చినప్పుడు ప్రతీసారి వారంతా కనబడేలా చూడాలని తెలిపారు. మండపము దగ్గర అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోవాలని, అలాగే డి.జేలకు ఎలాంటి అనుమతులు లేవని పూర్తిగా నిషేధం అన్నారు. కొద్ది మంది ఇండ్లలో గుండె జబ్బులు గలవారు, బి.పి గలవారు, వయసు పై బడిన వృద్ధులు ఉంటారని, అలాగే చదువుకునే విద్యార్థులకు ఆటంకం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సౌండ్ 12 డెసిబుల్స్ దాటి ఉండరాదని, రాత్రి 10-00 గంటలకు "లౌడ్ స్పీకర్లు" ఆఫ్ చేయాలని తెలిపారు. ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. లేని పక్షంలో చట్ట రీత్య చర్యలు తీసుకొనబతుందని తెలియజేసారు. ప్రజలకు అసౌకర్యం కలుగజేసే ఎటువంటి చిన్న సమాచారాన్ని అయిన మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి. లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్:



87126-59700 కు తెలపాలని సిపి అన్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు



## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ కలెక్టర్ తో కలిసి ఏ.టీ.సీ సెంటర్లకు ప్రారంభోత్సవాలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్పిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో నైపుణ్యంతో కూడిన శిక్షణ పొందడం ద్వారా యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను శనివారం హైదరాబాద్ లోని మల్లెపల్లి ఏ.టీ.సీ సెంటర్ నుండి మంత్రులు జి.వివేక్ వెంకటస్వామి, డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా లాంచనంగా ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ) ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెండు ఏటీసీ కేంద్రాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



ప్రారంభించారు. ఏటీసీ కేంద్రాలలో వివిధ కోర్సులలో శిక్షణ అందించేందుకు వీలుగా నెలకొల్పిన ఆధునిక యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా, సరికొత్త సాంకేతికత అంశాలతో యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఏటీసీ కేంద్రాలను ఏర్పాటు చేసిందని అన్నారు. అదే సమయంలో పారిశ్రామిక అవసరాలకు నైపుణ్యం కలిగిన అభ్యర్థులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ మేరకు నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కమ్మర్పల్లి, భీంగల్, నిజామాబాద్ లలో ఐదు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. ఒక్కో ఏ.టీ.సీ సెంటర్ కు రూ. 4.70 కోట్ల నిధులను ఖర్చు చేశారని వివరించారు. మొదటి ఏడాది ఆరు కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతోందని, క్రమక్రమంగా మార్కెట్ డిమాండ్ ఉన్న మరిన్ని ఆధునిక కోర్సులలో శిక్షణ అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని అన్నారు. టాటా కన్సల్టెన్సీ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఏ.టీ.సీ కేంద్రాలలో శిక్షణ ఇప్పిస్తోందని, దీని వల్ల విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ప్లేస్ మెంట్ గ్యారంటీ ఉందన్నారు. అంతేకాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో, మల్టీ నేషనల్





కంపెనీలలో ఆకర్షణీయ వేతనాలపై కొలువులు పొందేందుకు ఆస్కారం ఉంటుందని, స్వయం ఉపాధికి కూడా ఆ కోర్సులు ఊతమందిస్తాయని షబ్బీర్ అలీ అన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఏ.టీ.సీ కేంద్రాల ప్రిన్సిపాల్స్, ఇన్స్ట్రక్టర్లు, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఏరువాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వాసికి అవార్డు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పద్మానగర్ కు చెందిన డాక్టర్ సింగం సుస్మితకు ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఏరువాక ఫౌండేషన్ వార్షిక అవార్డు లభించింది. ఏరువాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ వార్షిక అవార్డులు 2024 సంబంధించి ఉత్తమ సృజనాత్మక ఆలోచన



ERUVAAKA FOUNDATION
KISAN MAHOTSAV - 2025
ANNUAL AWARDS OF EXCELLENCE IN AGRICULTURE - 2024, ANDHRA PRADESH
Certificate
BEST INNOVATIVE IDEATION PH.D-2nd PRIZE
is presented to
Singam Sushmitha
held on 26th & 27th September 2025
at K L University, Vaddeswaram, Guntur, Andhra Pradesh
Awards Committee Chairman
Dr. Nunna Trimurtulu
Former Director of Research, ANGRAU
Raghava Rao Gara
Founder and Director
Eruvaaka Foundation

విభాగంలో డాక్టర్ సుస్మిత ఎంపికయ్యారు. శనివారం గుంటూరులో జరిగిన కార్యక్రమంలో ఆమెకు సన్మానించారు. పద్మానగర్ కు చెందిన పోశెట్టి లావణ్య దంపతుల కూతురైన డాక్టర్ సుస్మిత పశ్చిమ బెంగాల్లోని బిధాన్ చంద్ర విశ్వవిద్యాలయంలో వ్యవసాయ కీటక శాస్త్రంలో పీహెచ్డీ చేశారు. అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లాకు




చెందిన ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ - మారెడ్డి శ్రీనివాసరెడ్డి అవార్డును అందజేసారు.

# కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## ఏఐటియుసి రాష్ట్ర రెండవ మహాసభలో

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతి కార్మికుడికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ వారి హక్కులను కాపాడడానికి ఎంతో కృషి చేస్తుందని నిజాంబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలీ, దడువాయి, చాట, స్వీపర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర రెండవ మహాసభల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని కార్మికులకు అండగా ఉంటామన్నారు. గత పదేళ్లలో మార్కెట్ యార్డ్ ఉందా లేదా అన్నట్టుగా ఉండేదని, రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్కెట్ కళకళలాడుతుందన్నారు. మార్కెట్ యార్డ్ కార్మికులకు అండగా మేముంటామని ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. 130 మందికి ఇల్లు లేవని నా దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఇండ్లు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అర్హులైన అందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేలా ఏర్పాటు చేస్తామన్నారు. 65 సంవత్సరాల పెంపు ఈఎస్ ఐ, ప్రావిడెంట్ ఫండ్ ఇచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రమాదంలో చనిపోయిన వారికి లక్ష రూపాయలు ఇచ్చేలా చూస్తామన్నారు. సిపిఐ మిత్ర పక్ష పార్టీ అని తప్పకుండా కార్మిక, కర్షకులకు అండగా ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మిక కర్షక పార్టీ అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యంగా ముందుకు వెళు _న్నామన్నారు. 200 కోట్ల మహిళలు బస్సులలో ప్రయాణించారని, 6800 కోట్లు మహిళలకు మిగిలిపోయాని గుర్తు చేశారు. సమస్యలు అన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూస్తామన్నారు.అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం విద్యా, వైద్యం, పెన్షన్ తో పాటు గుడు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్,



రాష్ట్ర మార్కెట్ కమిటీ చైర్మన్ల సంఘం అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ లో కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్నారు.గతంలో పరిపాలన చేసిన ప్రభుత్వం కార్మికుల పట్ల చిన్న చూపు చూసారని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మార్కెట్ లో లైసెన్సులు రెన్యువల్ చేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులను కొంత ఇబ్బంది పెట్టిన గాని కార్మికులను మాత్రం ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలతో పాటు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సహాయ సహకారాలతో మార్కెట్ అభివృద్ధి కి నా వంతు కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ యార్డు లో రైతులకు, కార్మికుల కోసం ఉచిత భోజన క్యాంటీన్ ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి సిపిఐ ఎమ్మెల్యే, రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబ శివ రావు, మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మునీశ్వర్, ఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి విలాస్, వరంగల్ మార్కెట్ యార్డ్ యూనియన్ అధ్యక్షులు రమేష్, జనగామ జిల్లా మార్కెట్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు శివాజీ వేణుమామల, మార్కెట్ అధ్యక్షులు కృష్ణ జనగామ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు యాకూబ్,నిజామాబాద్ జిల్లా హమాలీ యునియన్ అధ్యక్షులు పరుశురాం, జిల్లా దడువాయి యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస గౌడ్, జిల్లా గుమస్తా అధ్యక్షులు బాలాంజనేయులు, ప్రధాన కార్యదర్శి గట్ల శ్రీనివాస్ ,కూరగాయ వర్తకుల సంఘం అధ్యక్షులు కోబులింగం, హమాలి కార్యదర్శి శ్రీహరి, చాటా వర్కర్ యునియన్ అధ్యక్షురాలు




అనసూయ, కూరగాయల వార్తకుల సంఘం ప్రధాన కార్యదర్శి కండ్లకోయ ప్రసాద్, వ్యవసాయ మర్చంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కమల్ కిషోర్ ఇనాని, మల్లేష్, స్వరూప రాణి, వివిధ జిల్లాలకు చెందిన మార్కెట్ యార్డ్ వర్కర్ మహిళలు ,పురుషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవిత మంతా కృషి చేశారని అడిషనల్ డిసిపి బస్వారెడ్డి అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశానుసారంగా శనివారం నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) బస్వారెడ్డి క్రీ.శే. కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాలలు వేసిన అనంతరం అదనపు డి.సి.పి(అడ్మిన్) మాట్లాడుతూ సకలజనుల, సబ్బండ వర్గాల ప్రజల సంతోషంగా ఉండాలని, జీవితాంతం పోరాడిన వ్యక్తి. సాయుధ పోరాట కాలంలో పెత్తందారులను ఎదిరించిన వారికి న్యాయవాదిగా సేవలందించి, వారి తరపున న్యాయపోరాటం చేసిన ప్రజాస్వామిక వాది అని, గాంధీజీ స్ఫూర్తితో, దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిని నిలిపారని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం, జీవిత మంతా కృషి చేశారని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బంగారు తెలంగాణ కోసం శ్రమించాలని, భవిష్యత్తు తరాల కోసం అనునిత్యం ప్రతి ఒక్కరు కష్టపడాలని, భావితరాల కోసం బంగారు బాట వేయ్యాలని పోలీస్ శాఖ సిబ్బందికి అదనపు డీసీపీ (అడ్మిన్) పిలుపునిచ్చారు. ఈ జయంతి సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిపాలన అధికారి (ఏ.వో) ఆసియా బేగం, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, బషీర్, వనజా రాణి, రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తిరుపతి, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ వీరయ్య, పోలీస్ కార్యాలయం సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, సి.ఎస్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కంప్లైంట్ సెల్ సిబ్బంది హాజరుకావడం జరిగింది.

# దేవరకొండ ప్రభుత్వ పెన్షనర్స్ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికలు...




**అక్షర విజేత, దేవరకొండ** దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం 2025-2028 మూడు సంవత్సరాల కాలమునకు ఎన్నికలు తేది 26.09.2025 శుక్రవారం నాడు సేవాసధనంలో జిల్లా నాయకులు జెల్ల శ్రీశైలం, ఆంజనేయులు, నూనె రంగయ్య, మోహనరావు, కంచర్ల నారాయణ రెడ్డి సారథ్యంలో జరిగినవి. గత కమిటి అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్య సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, పడమటి శాంతకుమారి, సహాయ కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, జిల్లా కౌన్సిలర్స్ తాడిశెట్టి సుదర్శన్, బొలుసాని సత్యనారాయణ ఏకగ్రీవముగా ఎన్నిక కాబడినట్లు జిల్లా నాయకులు ప్రకటించినారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ దేవరకొండ యూనిట్ చక్కటి కార్యక్రమాలు మరియు చక్కటి భవనము నిర్మించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్తమమైన సంఘంగా పేరూపొందినారు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులను శాలవాలతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, సభ్యులు 100మంది పాలుగోన్నారు. నూతన కార్యవర్గమునకు జిల్లా, రాష్ట్ర, పాలుగొన్న సభ్యులు శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగినది. పసందైనా భోజనాలు ఏర్పాటు చేసినారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం

## పద్మశాలి సంఘం నాయకులు గుజ్జరి కనకరాజు

**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని పెద్ద శంకరంపేట మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు అన్నారు. శనివారం పట్టణంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను పద్మశాలి భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుజ్జరి కనకరాజు



మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సమాజంలో అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు. తొలి దశ మలిదశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ నాయకత్వ లక్షణాలు ఆయన పాటించిన నైతిక విలువలు చరిత్రలో చెరుపలేనివని నిజాం వ్యతిరేక చేనేత సహకార ఉద్యమం తెలంగాణ రైతాంగ పోరాట ఉద్యమాలు చేసిన బహుముఖ పోరాటయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు . ఈ కార్యక్రమంలో పద్మశాలి సభ్యులు, జంగం రాములు, అనిల్ డాక్టర్, శ్రీనివాస్,సుధీర్, లింగమేష్,రవి, సుదర్శనం, నవీన్,అనంతస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పండగ పూట పేదింట్లో విషాదం...

## బతుకమ్మ పండుగ రోజు ఇంటి పెద్ద దిక్కు హఠాన్మరణం..

## కొద్దిరోజులుగా వానలో తడుస్తూ ఇద్దరు ఆడపిల్లలతో తల్లి బిక్కువిక్కుమంటు జీవనం...

## స్పందించి సహాయం చేసిన పరకాల మున్సిపాలిటీ 9వ తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి..



**అక్షర విజేత/పరకాల ప్రతినిధి :** పరకాల మున్సిపాలిటీ పరిధి విలీన గ్రామం రాజీపేటలో ఇటీవల అకస్మాత్తుగా మృతి చెందిన పద్మ శాలి ముద్దుబిడ్డ ముదిగొండ రఘు కుటుంబాన్ని పరామర్శించి వారికి సహాయం చేయాలన్న ఉద్దేశంతో తొమ్మిదో వార్డు తాజా మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి 50 కిలోల బియ్యం తోపాటు కిరాణా సామాను అందించారు. కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ప్రభుత్వం ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిజెపి నాయకులు ధర్నా నారాయణ దాస్, వేముల అశోక్, వావిలాల రాజయ్య, కొర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతి

అక్షర విజేత మరిపెడ : మరిపెడ మండలంలో స్థానిక ప్రజా సంఘాల భవనంలో భారత యువజన ప్రజాతంత్ర సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ 118 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట శ్రీకాంత్ అధ్యక్షత వహించగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మధుసూదన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించాడని, అలాగే ఈ పేరు చెప్తే మనిషిలో నరనరాన భావోద్వేగం వస్తుంది అతి చిన్న వయసులో దేశం కోసం పోరాటం చేసిన వ్యక్తి భగత్ సింగ్ అని తెలిపారు. 21 సంవత్సరాలలో ఉరి తీయబడ్డ వ్యక్తి భగత్ సింగ్... ఉరి కంభం ఎక్కే ముందు ఉరి తాడును ముద్దాడిన వ్యక్తి భగత్ సింగ్ పొలంలో విత్తనాలు చల్లితే మొక్కలు వస్తాయి, పొలంలో తుపాకులు చల్లితే మళ్లీ తుపాకులు మొలుస్తాయా అని అడిగిన వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ పార్లమెంటుపై బాంబుల వేసిన వ్యక్తి భగత్ సింగ్...తాను ఉరితీయ తీసే కొద్ది క్షణాల ముందు నీకేం కావాలి అని అడిగితే ఒక పాకి పని చేసే అమ్మ చేత భోజనం వడ్డించుకుని తిన్న వ్యక్తి భగత్ సింగ్ అని అన్నారు. 1928 లో లాఠర్స్ నూ అధికారిని లాహోర్ లో కాల్చి చంపిన దాంట్లో భగత్ సింగ్ మొదటివాడు.. భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ ముగ్గురు ఒకేరోజు ఉరి తీయబడ్డారు.. ఈరోజు దేశ యువత భగత్ సింగ్ నూ ఆదర్శంగా తీసుకొని, నాటి భావి భారత పౌరులు, నూతన భారతదేశాన్ని నిర్మించాలని మధు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న, డివైఎఫ్ఐ మండల నాయకులు కోటా శ్రీకాంత్, పాగిండ్ల శీను సోమనబోయిన, పోదుపు గంటి వంశీ అక్కినపల్లి వింటూ, తమ్ముడబోయిన భార్గవ్, మూడు దయాకర్, రామ్ కుమార్ , శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు



# లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారి దర్శనం



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ : పెద్ద శంకరంపేట్ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులందరికీ ప్రత్యేక దర్శనం ఇచ్చారు.. పేటలో గడికోటలో.. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో.. గంగపుత్ర యూత్ భవాని కమాన్.. భవాని మందిరం. దుర్గా భవాని మందిరంలో అమ్మవారిని ప్రత్యేకంగా చెరుకుగడలు అరటి ఆకులు పలు రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.. ఉదయం సాయంత్రం ఆలయాలలో మండపాల వద్ద నిర్వాహకులు భక్తులు అధిక సంఖ్యలో ప్రతీక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

# ఇచ్చిన మాట నెరవేర్చిన భూక్య సురేష్ నాయక్

పుసులూరి శివ కోటా చారి( టైలర్ )పాలేరు



అక్షర విజేత పాలేరు:- కూసుమంచి మండలం పాలేరు గ్రామ నివాసి అయిన నేను పుసులూరు శివ కోట చారి వృత్తి టైలర్ జీవనం సాగిస్తున్నాను. ఈ మధ్యలో కంటి ఆపరేషన్ చేయించుకున్నాను. ఆ టైంలో భూక్య సురేష్ నాయక్ ని కలిసి నా ఆర్థిక పరిస్థితి గురించి చెప్పాను నేను పాలేరు గ్రామం వచ్చి తప్పకుండా కలుస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పాలేరు గ్రామం నా టైలర్ షాప్ దగ్గరికి వచ్చి నన్ను పరామర్శించి, నా ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారు నాకు 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. వారిని వారి కుటుంబాన్ని దేవుడు చల్లగా చూడాలని ఆ ముక్కోటి దేవతలను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా.

# కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రమోటర్ పుట్టిన రోజు వేడుకలు



అక్షర విజేత ఖమ్మం:- ఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రమోటర్,46 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు మేకల అశోక్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగినవి. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు.. ఈ సందర్బంగా మేయర్ మాట్లాడుతూ మేకల అశోక్ సోషల్ మీడియాలో చాలా బాగా పనిచేస్తారని కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో బాగా పనిచేస్తారని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా తను నిలుస్తున్నారని తాను ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో పార్టీ పరంగా కూడా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్ సింగం అంజయ్య నగర్ కాంగ్రెస్ నాయకులు కన్నం ప్రసన్న కృష్ణ అల్లే సాయి కిరణ్ ,46 48 డివిజన్ల అధ్యక్షులు షేక్ రజ్జ, భోజ్జ సత్యనారాయణ 46 48 డివిజన్ల బీసీ సెల్ అధ్యక్షులు తుపాకుల మధు, ఎడపల్లి రామకృష్ణ, మరాటి వీరేష్, ఆయాన సిరాజ్ ఇసాక్ వేచిరి రామకృష్ణ, గొడుగు మలుసూర్ శివ సారంగపాణి ఉపేందర్ అబ్బుల్ తదితరులు పాల్గొన్నారు.

# అందరినీ సమానంగా చూసేది దేవుడు ఒక్కడే

టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్





అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో: మతపరంగా దేవుడి పేరు వేరైనా అందర్నీ సమానంగా, చల్లగా చూసేది భగవంతుడు ఒక్కడే అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ గౌతమి నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ మునీర్, అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వి షరీఫ్ ఉత్సవాలకు రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు పరమత సహనంతో, ఐక్యతతో తమ తమ పండుగలను జరుపుకోవాలి, మతభేదాలు లేకుండా ప్రతి ఒక్కరు శాంతి, సోదరభావంతో ముందుకు సాగితే సమాజం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ మున్నేర్, సయ్యద్ అహ్మద్, బాబా భాయ్, హమీద్ ఖాన్, ఆసిఫ్ బాబా, షబ్బీర్, నవీన్ ఖాన్, ఏషిన్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి దుర్గమ్మ మండపాన్ని సందర్శించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో : దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద భక్తుల సందడి కొనసాగుతోంది. బోయినపల్లి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దండుగల యాదగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గమ్మ మండపాన్ని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ %o% కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సందర్శించారు. ఈ సందర్భంగా రమేష్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, మల్లికార్జున్ యాదవ్, శ్రీరామ్ మూర్తి, రాజేందర్, అస్లాం, అక్తర్ తదితరులు పాల్గొన్నారు.

# తిగుల్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన

అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన





అక్షర విజేత గజ్వేల్ : సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రోత్సవాల నిర్వాహకులు తిగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాశ్ రావు మాట్లాడుతూ. మా గ్రామంలో శివాలయంలో గత 18 సంవత్సరాలుగా ఒక్కటే అమ్మవారి విగ్రహం అత్యంత భక్తి శ్రద్దలతో గ్రామస్తుల అలాగే స్టార్స్ యూత్ రాధాకృష్ణ స్టార్స్ యూత్ అన్ని యువజన సంఘాలు మహిళలు అందరి సహకారంతో దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుపుతాముఅని తెలియజేశారు. ఇన్ని సంవత్సరాలు ఆ దేవి అందరి సహకారం అందించి గ్రామంలో ఆధ్యాత్మికతను అలాగే ఉత్సవాలను నిర్వహించాలని జరపడం ఆ తల్లీ దయనే అని తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శు క్రవారం సాయంత్రం గ్రామంలోని భక్తులందరూ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా కుంకుమార్చన చేశారు.అమ్మవారికి కుంకుమార్చన చేయడం అత్యంత ఫలప్రదం.కుంకుమ పూజ అర్చన అనేది దుర్గాదేవి పవిత్ర నామాలను ఉచ్చరిస్తూ ఆమెకు ఎర్ర సింధూర పొడిని సమర్పించే ఒక ఆరాధన భక్తులు తరచూగా లలిత సహస్రనామాన్ని ఉపయోగించి ప్రతి నామాన్ని భక్తి తో జపిస్తారు. మరియు ప్రతి నామానికి చిటికెడు కుంకుమను సమర్పిస్తారు. మా గ్రామంలో ని ప్రజలందరూ చల్లగా ఉండాలని పాడిపంటలు బాగుండి మంచిగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు.నవరాత్రోత్సవ నిర్వాహకులు బట్టు రాజశేఖర్ రెడ్డి, భువనగిరి రాజు,చౌదరి కర్నాకర్,స్వర్గం వెంకటేష్, రాచమల్ల శ్రీకాంత్, భువనగిరి వెంకటేష్,వంక అనిల్, గొర్లకడి రమేష్,వజ్రోజు భాను చారి,నవీన్ చారి,బోర్గోం నవీన్,జడల అయ్యాలం,మనీష్ రెడ్డి,కొల్లూరి కార్తిక్ రెడ్డి,ప్రసాద్,వజ్రోజు అఖిల, మాల సభ్యులు సీనియర్ సభ్యులు నాగిల్లి కృష్ణ రెడ్డి,చేకూర్తి అంజిరెడ్డి,చందు, గోవింద సంతోష్,చట్టుపల్లి వెంకటేష్ మహేందర్ చేకూర్తి లక్ష్మారెడ్డి, కుమ్మరి కనకయ్య, ప్రదీప్ సిరిపురం నరేష్,అవుతుల రఘు, శ్రీకాంత్,బొక్కల నర్సింలు,పూసల రవి,గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# పోలీస్ హెడ్ క్వార్టర్స్ దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో సిపి ప్రత్యేక పూజలు







ఆరవ రోజు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణ

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దుర్గా పరమేశ్వరి మాత మందిరంలో శనివారం లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులకు సిపి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదనపు డీసీపీ (ఏఆర్) రామచంద్రరావు , నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి , సిటీసి ఏసిపి రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి ( వెల్ఫేర్), సతీష్ (హెూమ్ గార్డ్), వినోద్, (ట్రాఫిక్), పోలీస్ హెడ్ క్వార్టర్ సిబ్బంది, పోలీస్ కార్యాలయ సిబ్బంది, సి.సి.ఆర్.బి సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్ విభాగం, రేంజ్ కార్యాలయం సిబ్బంది , స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పోలీసు సిబ్బంది కుటుంబీకులు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







అక్షర విజేత ఖమ్మం:- ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

జీవితంలో అనేక గొప్ప కార్యక్రమాలు చేసి మనకు మార్గదర్శకంగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, దేశ స్వాతంత్ర్య పోరాటం, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పోరాటంలో సైతం కొండా లక్ష్మణ్ బాపూజీ పాల్గొన్నారని, 3 గొప్ప ఉద్యమాలలో పాల్గొన్న గొప్ప చరిత్ర ఆయనకు ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రం స్వరాష్ట్రంగా ఆవిర్భవించి ప్రగతిపథంలో కొనసాగుతుండడంతో కొండా లక్ష్మణ్ బాపూజీ ఆత్మకు శాంతి చేకూరుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, వారు చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతంగా అమలుచేయాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, పద్మశాలి కులసంఘ నాయకులు, బీసీ కుల సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాసబాబు, బొమ్మరాజేశ్వర రావు, జిల్లా లక్ష్మీనారాయణ, పెండెం జనార్దన్, వెలగేటి చంద్ర మోహన్, బందారు శ్రీను, దుస్సా సత్యనారాయణ, కోరుపల్లి సత్యనారాయణ, పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గద్ద సునీత, వింజమూరి సంధ్యారాణి, గజ్జెల వెంకన్న, తాటి వెంకటేశ్వర్లు, లింగనబోయిన పుల్లారావు, మోదెపల్లి కృష్ణమూర్తి, కత్తి నెహ్రూ గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, కమర్తపు గోపాలరావు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



అక్షరవిజేత, ఏర్గట్ల : మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు, తొలి ,మలి దశ తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పద్మశాలి సంఘ సభ్యులు కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. స్వాతంత్ర సాధనలో , తెలంగాణ తొలి మలి దశ పోరాటంలో వారి రాజీలేని ఉద్యమస్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజాపూర్ణానందం, మాజీ సర్పంచ్ భాను ప్రకాష్, రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కోర్టులో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :- దసర నవరాత్రులలో భాగంగా తెలంగాణ బతుకమ్మ పండుగను ఇబ్రహీంపట్నం జిల్లా కోర్టు సముదాయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి శంకర్ శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి రీటా లాల్చంద్, జ్యోతి వెలిగించి కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ హిమబిందు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముద్దం వెంకటేశం, ప్రధాన కార్యదర్శి అరిగె శ్రీనివాస్ కుమార్, ఉపాధ్యక్షులు భాస్కర్, సహాయ కార్యదర్శి కృష్ణ ప్రభుత్వ ప్రాసిక్యూటర్ సాయికుమార్, ఏజిపి ఎక్సైజ్ నెలర్స్, కె.మల్లేష్, రామకృష్ణ, సీనియర్ న్యాయవాదులు అంజన్ రెడ్డి, జి.మహేందర్, బిక్షపతి, శ్రీనాథ్ రెడ్డి, రమేష్, సుష్మ, జక్కుల జగన్, శివకుమార్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు








**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణా సాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకులను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు. భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హొరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చిన సంతోషి మాత





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఆరవ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శ్రీ సంతోషి మాత అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ శ్రీ లలితా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భవాని దీక్ష మాతలకు దీక్షా పూజలతో పాటు చండీ హోమం రుద్ర హోమం నిర్వహించారు. శ్రీ లలితా మాత అలంకార భక్తులకు సామూహికంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారి సన్నిధిలో గల శ్రీ చక్ర యంత్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రుల భాగంగా బ్రాహ్మణ ముత్తైదువకు సుహాసిని పూజ నిర్వహించారు. మంగళ నిరాజనం మంత్రపుష్పాలతో అమ్మవారిని కీర్తి పాటలు పాడారు. మహిళలు సామూహికంగా సౌందర్యలహరి శివానందలహరి లలితా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మణపల్లి మురళీధర్ కోశాధికారి పాలవరపు రామమూర్తి ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్ ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోకు, పబ్బా ప్రకాశరావు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, ముదిరెడ్డి లింగారెడ్డి, బజ్జూరు శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్,అలంకరణ భక్తులు వీరవెల్లి విజయ్, తెడ్ల వాసుదేవరావు, య ద్రమళ్ళ ప్రసాద్, మిరియాల శివకుమార్, కె ఎస్ రెడ్డి, యామ హరిప్రసాద్, కమిటీ సభ్యులు నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, కక్కిరేణి పద్మ, గాయం శ్రీదేవి, కర్నాటి సూర్యకళ, కనకరత్నం, పల్లవి, సంధ్య, పద్మజ, అశోక లక్ష్మి, సంగీత, కవిత, ప్రభావతి, శిరీష, ఊహ,అశోక్ మిశ్రా, రాఘవాచార్యులు, వంశీకృష్ణ శర్మ దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# జెడ్.పి.టి.సి, ఎం.పి.పి స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ

## కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్ లో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డిప్యూటీ సీ.ఈ.ఓ సాయన్నలతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. జిల్లాలోని 31 జెడ్.పి.టి.సి, ఎం పి.పి స్థానాల కోసం ఎస్.సి, ఎస్.టి, బి.సి, జనరల్ రిజర్వేషన్లను వీడియో రికార్డింగ్ మధ్యన, నిబంధనలను అనుసరిస్తూ పూర్తి పారదర్శకంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 2011 జనాభా ప్రాతిపదికన ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్లు, బీ.సీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా బి.సి రిజర్వేషన్ కేటాయింపులు చేశామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 31 జెడ్.పి.టి.సి స్థానాలకు గాను ఎస్.టిలకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 5 జెడ్.పీ.టీ.సి స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని వివరించారు. అదేవిధంగా జిల్లాలోని 31 ఎం.పీ.పీ స్థానాలకు గాను ఎస్.టిలకు 3 స్థానాలు రిజర్వ్ అయ్యాయని, అందులో ఒకటి మహిళకు రిజర్వ్ అయ్యిందని కలెక్టర్ తెలిపారు. ఎస్.సి లకు 5 ఎం.పీ.పీ స్థానాలు రిజర్వ్ కాగా, మహిళలకు 2 స్థానాలు కేటాయించబడ్డాయని అన్నారు. బీ.సి లకు 13 స్థానాలు రిజర్వ్ కాగా, వీటిలో 6 స్థానాలు మహిళలకు కేటాయించబడినాయని తెలిపారు. మిగతా 10 మండలాలు జనరల్ కేటగిరిలో ఉండగా, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఖరారైన రిజర్వేషన్ల వివరాలను ప్రభుత్వానికి, ఎన్నికల కమిషన్ కు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

# నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు లభ్యం





## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ పద్ధతిలో ప్రారంభించిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:** మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏటిసి కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఏటిసి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మంచి శుభవార్త చెప్పారని, వచ్చే సంవత్సరం నుంచి ఏటిసి లలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు 2 వేల రూపాయలు స్టైపెండ్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి. కేంద్రం ద్వారా అందించే నైపుణ్య కోర్సులు, అందుబాటులో ఉన్న పరికరాలు ప్రపంచ స్థాయి పోటి పడేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐటిఐ -ఏటిసి కోర్సుల పట్ల ఏవైనా అపోహలు ఉంటే తొలగించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఏ.టి.సి. కోర్సులను పక్కాగా నేర్చుకొని మన నైపుణ్యాలను పెంచుకుంటే నెలకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కూడా భవిష్యత్తులో సంపాదించే అవకాశం లభిస్తుందని, మంచి స్కిల్ ఉన్న వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మనకు ఉన్న స్కిల్ ఆధారంగానే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. మన దేశంలో ఉత్పత్తి రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నైపుణ్యం కలిగిన వర్కర్ల డిమాండ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో దేశంలో చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే అందుబాటులో ఉంటాయని, అటువంటి వాహనాల మెకానిక్స్ పై నైపుణ్య శిక్షణ ఒక కోర్సు ద్వారా అందిస్తున్నామని అన్నారు. మనం డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను గౌరవించాలని, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని అన్నారు. ప్రస్తుతం చైనా నుంచి ప్రపంచానికి ఎక్కువగా ఉత్పత్తి పరికరాలు ఎగుమతి అవుతున్నాయని, మన దగ్గర కూడా ఉత్పత్తి రంగంలో నైపుణ్య శిక్షణ పెరిగితే డిమాండ్ లభించే మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. నైపుణ్య కోర్సులు ముగిసిన తరువాత ఉపాధిలో చేరే సమయంలో ఎప్పుడు మొదట జీతం గురించి ఆలోచించ వద్దని, ఒక కంపెనీలో చేరి మన నైపుణ్యాలను ప్రదర్శించి బాగా పనిచేస్తే దశల వారీగా మన ఎదుగుదల ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మంచి కెరియర్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మన ఇంటి దగ్గరే పని దొరకాలని అనుకుంటే జీవితంలో ఎటువంటి



ఎదుగుదల ఉండదని అన్నారు. ఇంటర్ తర్వాత బిట్స్ పిలాని కాలేజ్ లో సీటు వచ్చినప్పుడు ఎందుకు దూరం పోవాలని ఆలోచిస్తే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. మనం చేసిన నైపుణ్య కోర్సులకు అనుసంధానంగా మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విజ్ఞానం ఎక్కడి నుంచి దొరికిన తెలుసుకోవాలని, కళాశాలలో చెప్పిన దానికి అదనంగా మన వంతు ప్రయత్నంగా విజ్ఞానం పొందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం

## ఓబీసీ జిల్లా అధ్యక్షుడు,రవాణా అథారిటీ మెంబర్ డి.రాజా నరేందర్



**అక్షర విజేత,నిజామాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్న తపనకు నిదర్శనమని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు,రవాణా అథారిటీ మెంబర్ డి.రాజా నరేందర్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ,విద్య,ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని, రాజకీయ,సాంకేతిక,న్యాయ పరమైన,రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చిందన్నారు. దేశంలో ఒక పకడ్బందీగా, కులగణన చేపట్టి బీసీ కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చిందన్నారు. అగ్రవర్ణమైన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం, బిసి రిజర్వేషన్లు అమలు కోసం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అహర్నిశలు కృషి చేసారని తెలిపారు.బిసి సమాజం పక్షాన,కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ముదిరాజ్ సంఘాల అధ్వర్యంలో దుర్గాదేవి ఉత్సవ మూర్తి,బోనాల ఊరేగింపు




**అక్షరవిజేత, ఏర్గట్ల :** మండల కేంద్రమైన ఏర్గట్లలో ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో దుర్గాదేవి బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఈ ఉత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో బోనాలు ఎత్తుకొని దుర్గాదేవి ఉత్సవమూర్తితో గ్రామ కూడలిలో ఊరేగింపు నిర్వహించారు. దుర్గాదేవి మాలధారణ స్వాములు భవాని మాతకి జై అంటూ నినాదాలతో హొరెత్తించారు. యువకుల నృత్యాలతో, డిజే పాటలతో ఊరేగింపు ఆద్యంతం వైభవంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తి వాహనం వద్ద భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, దుర్గామాత స్వాములు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించాలి

## డీఎస్పీ నల్లపు లింగయ్య






**అక్షర విజేత కృష్ణ :** పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతాయుతమైందని విధి నిర్వహణలో ప్రతి ఒక్కరు ప్రజల మన్ననలు పొందుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట డిఎస్పి నల్లపు లింగయ్య శనివారం రోజు కృష్ణా పోలీస్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించారు. ముందుగా మక్తల్ సీఐ రామ్లాల్, ఎస్సై ఎస్ ఏం నవీద్ లు డిఎస్పి నల్లపు లింగయ్య కు పూల మొక్క అందించి స్వాగతం పలికారు ఈ సందర్భంగా డిఎస్పి గారు ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు, సిబ్బంది పనితీరు మొదలైన వాటిని పరిశీలించారు కృష్ణ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరితో ప్రత్యేకంగా మాట్లాడిన డిఎస్పీ నల్లపు లింగయ్య ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించే విధంగా మరింత కృషి చేయాలని పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సూచించారు. చట్ట ప్రకారం సమయానికి కేసుల పరిష్కారం ప్రజలకు మెరుగైన సేవలందించడంలో కృషి చేయాలని సూచించారు శాంతి భద్రతల పరిరక్షణ నేరాల నియంత్రణలో నూతన పద్ధతులు ఆలంబించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ యూనిఫామ్ నిట్ టర్నవట్ ఉండాలని, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని ఉంటే ఎస్పీ గారి దృష్టిలో ఉంచి వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు ఈ తనిఖీల్లో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్ఐ ఎస్ ఏం నవీద్, పోలీసు సిబంది పాల్గొన్నారు.

# రసూల్‌పురా 2 బి.హెచ్.కె ఇండ్లకు కేసీఆర్ హయాంలోనే శంకుస్థాపన

## బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు రసూల్‌పురాలోని నారాయణ జోపిడి సంగం వద్ద రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంపై బీఆర్ఎస్ నాయకుడు టీఎన్ శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండో వార్డు ఇంచార్జ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు కేసీఆర్ హయాంలోనే 41 కోట్ల రూపాయలతో శంకుస్థాపన జరిగినట్లు తెలిపారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇండ్లు అందించినప్పటికీ, పేదల గోడు విని నిర్మాణానికి కృషి చేసిన మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, అలాగే మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి పాత్రను ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ లలితా పరమేశ్వరి అవతారంలో అమ్మవారి దర్శనం

### అమ్మవారి పూజలో పాల్గొన్న ముమ్మడి దొడ్డచారి నిహారిక దంపతులు




**అక్షర విజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆరవ రోజు శనివారం ముమ్మడి దొడ్డచారి నిహారిక దంపతులు అమ్మవారి పూజలో పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం చెరుకు గడలతో ప్రత్యేక అలంకరణలో శ్రీ లలితా పరమేశ్వరి అవతారంలో అమ్మవారు,దర్శనమిచ్చారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శరావళి మాత ఉత్సవ సేవా సమితి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రత్యేకంగా 2.5గ్రాముల బంగారం ముక్కుపుడక టోకెన్ పెట్టడం జరిగిందని,శరావళి మాత ఉత్సవ సేవ సమితి సభ్యుల వద్ద 301రూపాయలతో టోకెన్ తీసుకొని భక్తులు వారి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,శరావళి మాత ఉత్సవ సేవా సమితి సభ్యులు,గ్రామ ప్రజలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి కీ మోక్షం ఎప్పుడో



**అక్షర విజేత.అదిలాబాద్ జిల్లా బ్యూరో.** అదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలము లోని మోర?ండి బ్రిడ్జి వరద నీటి ప్రవాహం తో కోత కు,గురై పూర్తిగా,పై భాగము కోటుకు పోయింది.గ్రామస్తులకు,మరియు విద్యార్థులకు చాలా ఇబ్బందిగా, ఉంది.చిన్న వర్షానికే వరద రావడం తొ,కనీస నిత్యావసర సరుకుల కోసం వెళ్ళలేని, పరిస్తితి ఉంది. గతం లో కూడా, ఆర్.అండ్ బి కి సంబంధించిన అధికారులు,వచ్చి,పరిశీలించి, వెళ్లిపోవడం జరిగింది.అయిన ఇంత వరకు దానికి దశ,దిశ లేదు.ఇప్పుడైనా కనికరించి,దీనికి సంబంధించిన అధికారులు, వంతెనను నిర్మించాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు కొనసాగిస్తాం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### పటాన్చెరులో బాపూజీకి ఘన నివాళి






**పటాన్చెరు అక్షర విజేత :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్చెరు పట్టణంలోని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన బాపూజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలను, ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందించాలని సొంత నిధులతో బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన రాజకీయ అవకాశాలు కావాలని కోరుకున్న వ్యక్తుల్లో ప్రథముడు బాపూజీ అని కొనియాడారు. తొలి దశ, మలి దశ తెలంగాణ పోరాటంలో బాపూజీ పాత్ర మరువలేనిదని అన్నారు. ఆయన ఆశయ సాధనకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్, కంకర సీనయ్య, వెంకటేష్, పద్మశాలి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ నేత కొండ లక్ష్మణ్ బాపూజీ

### టీ పొడితో లక్ష్మణ్ చిత్రం వేసిన రామకోటి రామరాజు

### 110వ జయంతికి రామకోటి సంస్థ ఘన నివాళి






**అక్షర విజేత గజ్వేల్:** ఉద్యమ శిఖరం స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి సందర్భంగా వినూతంగా టీ పొడిని ఉపయోగించి అత్య అద్భుతంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రాన్ని చిత్రించి శనివారం రోజు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ఘన నివాళులు అర్పించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ విముక్తికి ప్రత్యేక రాష్ట్ర సాధనకు కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఉద్యమ జీవి కొండ లక్ష్మణ్ బాపూజీ అని సేవలను కొనియాడారు.

# భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటరాదు

### శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదు

### నవాబు పేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నవాబుపేట్ మండల గ్రామాల భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని నవాబుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ అన్నారు. శనివారం నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తలారి శేఖర్ మీడియాతో మాట్లాడుతూ, మండలంలోని చించల్పేట్, అక్నాపూర్, అత్తాపూర్, గంగ్యాడ, పూలపల్లి ఈ గ్రామాల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి వాగులు నిండి పొర్లుతున్నాయని ప్రజలు ఎటు పరిస్థితిల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా మిగతా గ్రామాల్లోని ప్రజలు కూడా గ్రామాలలోని పాడుబడ్డ ఇండ్లలో ఉండకుండా ఇనుప స్తంభాలను ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు వర్షాలు నిండుకుండల్లా కురిసిన పొలాల దగ్గరికి వెళ్లకుండా బావులు చెరువుల దగ్గరకి వెళ్లి సాహసాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాల పైన ప్రజలు చీకటి కాకముందే తమ గమ్యానికి చేరుకునే విధంగా జాగ్రత్త పడాలన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లే దారులు నీళ్లు నిలిచి చాలా భయానకరంగా మారిందని అన్నారు. మరొక మూడు రోజులు ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .నవాపేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తోటి నాయకులకు కానీ అధికారులకు కానీ తెలియజేయాలని పేర్కొన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే పక్కవారి సహాయము కోరాలని పేర్కొన్నారు. నవపేట్ మండలంలోని ఏ గ్రామంలోనైనా సమస్యలు ఉంటే వెంటనే తోటి స్నేహితులతో పంచుకోవాలని ఆయన అన్నారు.

# పేదలకు సొంత ఇంటి కల నెరవేరింది



కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజా పాలన ద్వారా పేదవారి సొంతింటి కల నెరవేరినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. రెండో వార్డ్ రసూల్పుర, నారాయణ జోపిడి, గాంధీనగర్, శ్రీరాం నగర్ ప్రాంతాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పూర్తయ్యాయని ఆయన వివరించారు. ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ పాల్గొని దసరా కానుకగా ఇండ్ల పట్టాలను లబ్ధిదారుల చేతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్, కలెక్టర్ దాసరి హరిచందన, అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హౌసింగ్ యండీ గౌతమ్, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశోక్ చక్రవర్తి, సంబంధిత డిపార్మెంట్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెటిరో డ్రగ్స్ కాలుష్యంపై ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి ఆగ్రహం





**పటాన్చెరు అక్షర విజేత :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు నల్లకుంట చెరువును పర్యావరణ వేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి శనివారం గ్రామస్తులతో కలిసి సందర్శించారు. చెరువు పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం వార్డు కార్యాలయంలో గ్రామస్థలతో సమావేశమై తదుపరి కార్యాచరణపై చర్చించారు. ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ, హెటిరో డ్రగ్స్ యూనిట్-1 కారణంగా నల్లకుంట చెరువు పూర్తిగా కాలుష్యానికి గురైె%శీ%దని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమపై చర్యలు తీసుకోవాల్సిన పీసీబీ అధికారులు నిర్లక్ష్యం వహించడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. కరప్ట్ రాజకీయ వ్యవస్థ ఏర్పడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. చెరువు నీటి శాంపిల్స్ సేకరించి పరీక్షించి, ఈ అంశాన్ని నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా దృష్టికి తీసుకెళ్లి రైతులకు తప్పకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు అందరూ సమిష్టిగా శాంతియుతంగా పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఎర్త్ లీడర్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యాలను కాపాడాల్సిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజా ప్రతినిధులు పరిశ్రమలకి అమ్ముడై ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.

# బీసీల కు రాజ్యాధికారం దిశ గా కాంగ్రెస్ పార్టీ అడుగులు

### బాణాల లక్ష్మణ్, ఓబీసీ, చైర్మన్

**అక్షరవిజేతఖమ్మం:-** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం హర్షనేయం అని ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి నిదర్శనం అని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ ఓబిసి చైర్మన్ బాణాల లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అదేవిధంగా జడ్పిటిసి ఎంపీపీ సర్పంచ్ పదవుల్లో కూడా ఈ రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని,. ఇది పూర్తిగా బీసీల పట్ల మా కాంగ్రెస్ పార్టీ కి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనంగా భావించాలని, గతంలో చాలా పార్టీలు బీసీలకు అవి చేస్తాం ఇవి చేస్తాం అని నోటిమాటలుగా చెప్పటం ఆచరణలోకి వచ్చేసరికి శూన్యహస్తం చూపించడం జరిగింది, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన చేతల ద్వారా బీసీలకు అండగా నిలబడ్డారని అన్నారు. దేశంలో అత్యధిక సంఖ్యలో ఉన్న బీసీలకు ఇప్పటివరకు అన్యాయం జరుగుతూనే వస్తుంది తన పాదయాత్ర ద్వారా బీసీలకు జరుగుతున్న నష్టాన్ని గమనించిన రాహుల్ గాంధీ బీసీలకి రాజ్యాధికారం దక్కాలంటే మాటల ద్వారా కాకుండా చేతుల ద్వారానే చేసి చూపించాలని భావించి క అది తెలంగాణ రాష్ట్రం నుంచే మొదలు పెట్టడం నిజంగా బీసీల అదృష్టంగా భావిస్తున్నమని అన్నారు. ఇకనైనా టిఆర్ఎస్ బిజెపి పార్టీలు గోడమీద పిల్లి లాగా కాకుండా బీసీ ల పట్ల తమ స్పష్టమైన వైఖరిని తెలియజేయాలని, నిజంగా మీకు బీసీల పై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల అవలంబిస్తున్న విధానాలకు మద్దతు తెలియజేసి బీసీలకు అండగా నిలవాల్సిన అవసరం ఉన్నదని,.లేదంటే రానున్న రోజుల్లో మిమ్మల్ని బీసీ వ్యతిరేకులుగా భావించి మీకు తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం వస్తుందని అన్నారు.



# ప్రణాళికాబద్ధంగా పటాన్చెరు డివిజన్ అభివృద్ధి



### పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### మూడు కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**పటాన్చెరు అక్షర విజేత :** ప్రభుత్వ సహకారం.. ప్రజల భాగస్వామ్యంతో నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, సీతారామపురం కాలనీ, శాంతినగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీ, కృషి డిఫెన్స్ కాలనీలలో మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, బీటి రోడ్లు, వరద నీటి కాలువల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద మాధవరం శివయ్య పేరుతో వసతి గృహం

**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** శ్రీశైలంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వసతి గృహని ఏర్పాటు చేసినట్లు ఓల్డ్ బోయినపల్లి 119 ముద్దం నరసింహ యాదవ్ తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమంలో స్వయంగా ఆయన పాల్గొన్నట్లు తెలిపారు. శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం సమీపంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన తండ్రి కీర్తిశేషులు మాధవరం శివయ్య నారాయణరావు జ్ఞాపకార్థం ఈ వసతి గృహాన్ని నిర్మించినట్లు వెల్లడించారు. కాగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి గృహప్రవేశము చేశారు. ఈ వేడుకల్లో బాలనగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్ర చారి, డివిజన్ నాయకులు కర్రె జంగయ్య, మైపాల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, జనరల్ సెక్రెటరీ హరినాథ్, సీనియర్ నాయకులు, మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు.




# బాచుపల్లి ఫ్లైఓవర్ పనుల జాప్యం పై నిరసన ప్రజల ఆగ్రహం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు








**అక్షర విజేత, దుండిగల్ :-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో జాప్యం, నిర్లక్ష్యాన్ని తీవ్రంగా నిరసిస్తూ హరితవనం కాలనీ కమాన్ వద్ద స్థానికులు భారీ స్థాయిలో ఆందోళన చేపట్టారు. వర్షం కురుస్తున్నా కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆగ్రహానికి నిదర్శనంగా నిలిచింది.ప్రజలు ఈ సందర్భంగా పలు డిమాండ్లు చేశారు.ఫ్లైఓవర్ నిర్మాణంపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి.నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి, వివిధ శాఖల మధ్య సమన్వయం కొరకు స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలి.ఫ్లైఓవర్ పూర్తి చేయడానికి ఖచ్చితమైన డెడ్‌లైన్ విధించాలి.ఫ్లైఓవర్ ఉపరితలం పూర్తి కాకముందే ఇరుపక్కల సర్వీస్ రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.ప్రజా సౌలభ్యం కోసం ఇరుపక్కల యూటర్న్‌ను క్రాస్ రోడ్డుకు దగ్గరలో ఏర్పాటు చేయాలి.ఈ సమస్యలను ప్రభుత్వం, అధికారులు తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రజలు హెచ్చరించారు. ప్రజల ఓర్పును సహనాన్ని నిర్వాహకుల చేతకానితనంగా భావించవద్దని స్పష్టంగా తెలిపారు.బాచుపల్లి ఫ్లైఓవర్ పనులపై జరుగుతున్న ఆలస్యం కారణంగా ప్రాంతీయ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇక మౌనంగా ఉండబోమని ఈ నిరసన ద్వారా స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు బిజెపి నాయకులు సుబ్బారావు దాసి నాగరాజు, రచ్చ చక్రధర్ కొండమ నాయుడు, వివిధ కాలనీలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ నాయకులు సగ్గుర్తి సంజీవరావు మృతి

**కార్మిక హక్కుల కోసం నిరంతరం శ్రమించిన దళిత దీనబాంధవుడు**


**తుది శ్వాస వరకు ఎర్రజెండా తోనే**

**సంజీవరావు పార్థివ దేహానికి పార్టీ జెండాకప్పి నివాళులర్పించిన రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు**




**అక్షర విజేత ఎర్రుపాలెం:** బడుగు బలహీన వర్గాల కోసం, కార్మికుల హక్కుల కోసం ఎర్రజెండా చేతబట్టి పోరు బాటలో నిలిచిన దీన బాంధవుడు కామ్రేడ్ సంజీవరావు హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందటం సిపిఎం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ నాయకులు ఆవేదన చెందారు.ఎర్రుపాలెం మండలం పెగళ్లపాడు గ్రామానికి చెందిన కామ్రేడ్ సగ్గుర్తి సంజీవరావు శనివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయనమండల కమిటీ సభ్యులు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం ( కెవిపిఎస్) జిల్లా నాయకులుగా కొనసాగారు. అమరుడు సంజీవరావు దళిత కుటుంబంలో జన్మించి అనేక పదవులను చేపట్టి ప్రతినిత్యం ప్రజల హక్కుల కోసం తపించి తుది శ్వాస వరకు సిపిఎం పార్టీ కార్యకలాపాలలో సుర్గు పాల్గొనేవారని గుర్తు చేశారు. తొలుత రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు సంజీవరావు పార్థివ దేహానికి పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు.జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు రాష్ట్ర,కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,మాజీరాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు కులవివక్షవ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ అమరజీవి కామ్రేడ్ సంజీవరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసివిప్లవ జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, శీలం నరసింహారావు,మంద సైదులు,మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మండల నాయకత్వం శాఖ కార్యదర్శులు,ఈవిధ గ్రామాల పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, టిడిపి అధ్యక్షులు దోమందుల సామేలు, టిఆర్ఎస్ నాయకులు యన్నాం శ్రీనివాస్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి, వివిధ పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక నాయకులు హాజరై ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

# అభివృద్ధి సంక్షేమంలో చంద్రబాబు కాలంతో పోటీపడుతున్నారు : ప్రత్తిపాటి



**అక్షర విజేత చిలకలూరిపేట :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవడంతో వైసీపీకి నిద్రలేని రాత్రులు జగన్ పాలన ప్రజలకు పీడకలగా మిగిలితే... చంద్రబాబు సుపరిపాలన సుఖసంతోషాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యం తీసుకొచ్చింది. జగన్ కు రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పడితే.. చంద్రబాబు కేవలం 5 రోజుల్లో పింఛన్లు రెట్టింపు చేసి పేదలకు పెద్దదిక్కుగా నిలిచాడు తల్లికి వందనం, స్త్రీశక్తి పథకాలతో ప్రభుత్వం మహిళల మనసులు గెలిచింది అన్నాక్యాంటీన్లతో పేదల కడుపునింపుతున్న నాయకుడు చంద్రబాబు కేవలం 150 రోజుల్లో మెగా డీఎస్సీ అమలుతో లోకేశ్ అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడులి అన్నదాతా సుఖీభవ పెట్టుబడిసాయం రైతులకు వరంలి 13,226 గ్రామసభల నిర్వహణ.. రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ప్రజాప్రభుత్వ పనితీరుకు నిదర్శనంలి సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంశంపై శాసనసభలో జరిగిన లఘుచర్చలో మాజీమంత్రి ప్రత్తిపాటి.సూపర్ సిక్స్ సూపర్ హిట్ అవడంతో వైసీపీ నిద్రలేని రాత్రుల్లు అనుభవిస్తోందని, గత ఐదేళ్ల పాలన ప్రజలకు పీడకలగా మిగిలిందని, సమస్త వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, అలాంటి స్థితి నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించడానికి చంద్రబాబుకు 15 నెలలు పట్టిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం శాసనసభలో 'సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్' అన్న అంశంపై చేపట్టిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కాలంతో పోటీపడుతూ.. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల అంచనాలకు మించి కూటమిప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి, సంక్షేమమనే జోడు గుర్రాలపై సవారీ చేస్తోంది. జగన్ రెడ్డి అంతగా ఆర్థిక విధ్వంసం చేసినా ఇన్ని పథకాలు.. సకాలంలో ఎలా అమలుచేస్తున్నారని ప్రజలు కూడా ఆశ్చర్యపోతున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రూ..1000పెంచడానికి జగన్ ఐదేళ్లు పడితే.. చంద్రబాబు 5 రోజుల్లో పింఛన్ రెట్టింపు చేశాడు ఐదేళ్లలో జగన్ పెంచలేని సామాజిక పింఛన్లను చంద్రబాబు కేవలం 5 రోజుల్లోనే పెంచాడని, రూ.3వేల నుంచి రూ.4వేలకు పెంచిన ఘనత ఆయనదేనని ప్రజలే చెబుతున్నారని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ కు రూ.1000 పెంచడానికి ఐదేళ్లు పట్టిందన్నారు. 64 లక్షల మందికి కేవలం పింఛన్లకే 15నెలల్లో రూ.45వేల కోట్లు పంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిదని ప్రత్తిపాటి కొనియాడారు. పింఛన్ల పెంపులో జగన్ మాటలకు పరిమితమైతే, చంద్రబాబు చేతల్లో నిరూపించాడని ప్రజలే చెప్పుకుంటున్నారన్నారు. తల్లికి వందనం అమలుతో కూటమిప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించింది. తల్లికి వందనం పథకం అమలుతో కూటమి ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని, గతంలో జగన్ ఇంట్లో ఇద్దరు పిల్లలుంటే కేవలం ఒక్కరికే అమ్మఒడి ఇచ్చి మోసగించాడన్నారు. ఆ సొమ్ముకూడా తర్వాత నాన్నబుడ్డి పేరుతో రూ.30వేలకోట్లు తిరిగి తనఖజానాకే చేర్చాడన్నారు. కానీ నేడు యువ నాయకుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో 64 లక్షల మంది విద్యార్థులకు ఒకేరోజు తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయడం జరిగిందన్నారు. అన్నదాతా సుఖీభవ కింద 47లక్షల రైతాంగానికి పెట్టుబడి సాయం అన్నదాతా సుఖీభవ కింద ఇప్పటికే ప్రభుత్వం రూ.7వేల తొలివిడత సాయం రైతులు ఖాతాల్లో వేసిందని, మిగిలిన సొమ్మును కూడా త్వరలోనే జమచేస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. ఏడాదికి రూ.20వేల పెట్టుబడి సాయం 47 లక్షల మంది రైతాంగానికి ప్రభుత్వం అందచేస్తోందన్నారు. స్త్రీశక్తి పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతోంది. స్త్రీ శక్తి పథకం కింద ఇప్పటికే 5కోట్ల మంది బస్సుప్రయాణాన్ని వినియోగించుకున్నారని, ఏటా ఆర్టీసీపై రూ.2వేలకోట్ల భారం పడుతోందన్నారు. ఈ పథకం వల్ల ఉపాధి, ఉద్యోగాలు చేసుకునే మహిళలకు మంచి లబ్ధి కలుగుతోందన్నారు.కేవలం 150 రోజుల్లో మెగాడీఎస్సీ అమల్లో లోకేశ్ కృషి అసామాన్యం..మెగా డీఎస్సీని సాకారం చేయడం ద్వారా ప్రభుత్వం వేల కుటుంబాల్లో దసరా పండుగ సంతోషాన్ని ముందే తీసుకొచ్చిందన్న ప్రత్తిపాటి, నియామకపత్రాలు అందుకున్న అభ్యర్థుల కళ్లల్లోని ఆనందమే అందుకు నిదర్శనమన్నారు. కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీని పారదర్శకంగా అమలు చేయడంలో మంత్రి లోకేశ్ కృషి అసామాన్యమని, డీఎస్సీ నిర్వహణకు అడ్డుపడుతూ న్యాయస్థానాల్లో వేసిన 100కు పైగా పిటిషన్లను పరిష్కరించి మరీ నూతన ఉపాధ్యాయుల కల నిజం చేశాడని ప్రత్తిపాటి తెలిపారు జగన్ పేదల నోటికాడ కూడు తీస్తే..చంద్రబాబు మూడుపూటలా వారి కడుపు నింపుతున్నారు. 204 అన్నా క్యాంటీన్ల ఏర్పాటుతో ప్రభుత్వం పేదల కడుపు నింపుతోందని, రెక్కాడితే గానీ డొక్కాడని ఎందరో కూలీలకు ఈ క్యాంటీన్లు ఎంగానే ఉపయోగపడుతున్నాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ రెడ్డి పేదల నోటివద్ద కూడు లాగేసి క్షమించరాని తప్పు చేశాడన్నారు. అధికారంలోకి వచ్చీ రాగానే చంద్రబాబు పేదల ఆకలి బాధ తీర్చాడన్నారు. పథకాల్లో అమల్లో భాగంగా అతి త్వరలోనే ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద ఆటోడ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ.15వేలు అందించనుందన్నారు. పథకాలే కాకుండా వర్గాల వారీగాప్రజలకు పలురకాల రాయితీలు, సబ్సిడీలు అందిస్తున్న ఘనత కూటమిప్రభుత్వానిదని బీసీలకు గృహ నిర్మాణం కోసం రూ.50 వేలు, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు రూ.98 వేల వరకు సబ్సిడీ అందిస్తోందన్నారు. 13,226 గ్రామసభల నిర్వహణ.. రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ప్రజాప్రభుత్వ పనితీరుకు నిదర్శనం రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పూర్తి సానుకూలతతో ఉందని, వేగంగా జరిగే పనులే అందుకు నిదర్శమని ప్రత్తిపాటి తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నాయకత్వంలో 13,326 గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించడం ప్రపంచ రికార్డ్ అని ప్రత్తిపాటి తెలిపారు. పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం వేగంగా పనిచేయడం సామాన్య విషయం కాదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసిన యూనివర్సల్ హెల్త్ పాలసీ, రూ.25లక్షల ఆరోగ్యబీమా అందించడం పేదలకు వరమన్నారు. దేశవిదేశాల్లోని పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి తొలుత ఏపీకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దానికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్న బ్రాండే నిదర్శనమన్నారు. రాష్ట్రానికి రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం జరిగిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పన కూడా ప్రభుత్వం త్వరలోనే సాధ్యం చేస్తుందని, ఇప్పటికే 7లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. పోలవరం-అమరావతి నిర్మాణ పనులు రెట్టింపు స్పీడ్ తో జరుగుతున్నాయని, బాధ్యతాయుతమైన ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని ప్రత్తిపాటి సభసాక్షిగా స్పష్టంచేశారు.

# ముగిసిన అంతర్జాతీయ సదస్సు




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (తాడేపల్లిగూడెం):** స్థానిక శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న "సోషియల్ అండ్ సస్టైనబుల్ ఇన్నోవేషన్స్ ఇన్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ (%బాూ×-×జు%'25)" 2వ అంతర్జాతీయ సదస్సు శనివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శశి విద్యాసంస్థల చైర్మన్ శ్రీ బూరుగుపల్లి వేణు గోపాల కృష్ణ మాట్లాడుతూ రెండు రోజుల పాటు సాగిన ఈ సదస్సులో అంతర్జాతీయ, జాతీయ ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని సుస్థిర సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక ఆవిష్కరణలపై విలువైన ఆలోచనలను పంచుకున్నారన్నారు. ఇలాంటి కాన్ఫరెన్స్ కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ ఈ సదస్సులో వివిధ సాంకేతిక సెషన్లు, కీలక వక్తల ఉపన్యాసాలు, పేపర్ ప్రెజెంటేషన్లు సదస్సుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న పరిశోధకుల ప్రతిభావంతమైన పత్రాలు స్ప్రింగర్ నేచర్ పబ్లికేషన్ భాగస్వామ్యంతో ప్రచురించబడనున్నాయని కన్వీనర్ మంతెన శిరీష తెలిపారు. ముగింపు సమావేశంలో అతిథులు మాట్లాడుతూ, ఈ సదస్సు ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులకు గ్లోబల్ స్థాయి అవగాహన కలిగిందని, సైట్ విద్యాసంస్థ ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు నిర్వహించడం గొప్ప ముందడుగని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన మేనేజ్మెంట్ వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మొహమ్మద్ ఇస్మాయిల్, నిర్వాహక కమిటీ సభ్యులు, పాల్గొన్న ప్రతినిధులు అందరికీ అతిథులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార ప్రయత్నం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఓల్డ్ బోయినపల్లి 119వ డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానంతో హనుమాన్ నగర్‌ను పర్యటించి, స్థానిక సమస్యలను భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏనుగుల తిరుపతి పరిశీలించారు. కాలనీలో ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్ సభ్యులు ఈటెల్ రాజేందర్ దృష్టికి తీసుకువెళ్ళి, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజ్ సమస్యలు, దేవాలయ నిర్మాణం మరియు ఇతర ప్రాంతీయ అంశాలపై అధికారులను చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి జిహెచ్ఎంసి స్ట్రీట్ లైట్స్ విభాగం డి ఈ స్వప్న, వాటర్ వర్క్స్ మేనేజర్ యాదగిరి ఫోన్ ద్వారా చర్చించి, తగిన చర్యలు తీసుకునేలా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హర్షిత్ సింగ్, సందీప్ కాలనీ అసోసియేషన్ సభ్యులు రాజు ముదిరాజ్, ఎగుర్ల మల్లేష్, బాలరాజు, శిరీష్, శ్రీధర్, ఎల్లేష్ కనుకయ్య, మహేష్, మల్లేష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటిని కల నెరవేర్చడం సంతోషం

**బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ సదా కేశవరెడ్డి**




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ రసూల్పుర రెండో వార్డులో ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలోబోర్డు మాజీ ఉపాధ్యక్షులు సదాకేశవరెడ్డి పాల్గొన్నారు. ఎదల సొంతింటి కలలు నెరవేర్చడం సంతోషంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో బస్తీల రూపు రేఖలను మార్చి ఆధునిక ఇండ్లుగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్,కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**అక్షర విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం గిరిజన సంక్షేమ కమిటీ సభ్యులుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నియమితులయ్యారు. ఎమ్మెల్యే గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం పట్ల ఎప్పటికప్పుడు కృషి చేస్తూ వస్తున్నారు. ఈ నియామకం ద్వారా గిరిజనుల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కలుగుతుందని భావిస్తున్నారు. గిరిజన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్రస్థాయి వుషు ఛాంపియన్షిప్ లో సత్తా చాటిన కరిష్మా




**అక్షర విజేత బెల్లంపల్లి :** సెప్టెంబర్ 25న మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి వుషు ఛాంపియన్షిప్ లో పాల్గొని యు 17-70 కిలోల బరువు కేటగిరీ వుషు ఛాంపియన్షిప్ లో మైనారిటీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల బెల్లంపల్లిలో 9వ తరగతి చదువుతున్న కరిష్మా రజిత పతకాన్ని గెలుచుకుందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి.నీలు తెలియ జేస్తూ కరిష్మాను అభినందనలు తెలియజేశారు. శిక్షణను ఇచ్చిన కరాటే మాస్టార్ అంబాల శిరీషను అభినందించినారు. రాష్ట్రస్థాయిలో రజిత పతకం సాధించడం సంతోషంగాను, గర్వంగాను ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ యం.డి.నీలు ఒక ప్రకటనలో తెలియచేశారు.

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న నందారం నరసింహ గౌడ్..




**అమీన్పూర్ అక్షర విజేత :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని.. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపాలను దర్శించుకుని.. అన్న ప్రసాద కార్యక్రమాలను ప్రారంభించిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందారం నరసింహా గౌడ్ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో. ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంద్రేశం జ్ఞానేశ్వర్, మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

# కాత్యాయని అవతారంలో బాలా త్రిపుర సుందరి




**అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** (తాడేపల్లిగూడెం) దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా తాడేపల్లి మండలం వీరంపాలెం బాలా త్రిపుర సుందరి పీఠంలో అమ్మవారిని శనివారం కాత్యాయని రూపంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ గరిమెళ్ళ వెంకటరమణ శాస్త్రి మాట్లాడుతూ కాత్యాయని అమ్మవారు సుమంగళి స్వరూపమని స్త్రీమూర్తులకు మంగళకరమైన జీవితాన్ని ప్రసాదించే సాత్విక దివ్య శక్తి స్వరూపమని అన్నారు. ఏ ఇంట మంగళకరమైన శుభకార్యాలను కోరుకుంటున్నారు కాత్యాయిని మాత్రం నటించడం ద్వారా సర్వ శుభాలు కలుగుతాయని అన్నారు. ఈరోజు జరిగిన నవావరణ పూర్వక శ్రీ చక్రార్చన చండీ హోమం ఏకాదశ రుద్రాభిషేకం తదితర విశేష కార్యక్రమాలలో పెన్మత్స నరసింహారాజు దంపతులు ఈశ్వర రాజు దంపతులు ప్రముఖ వ్యాపారవేత్త సాంబశివరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 29 సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని మేధా సరస్వతి అమ్మవారి ఆలయాన్ని విశేషంగా అలంకరిస్తున్నట్లు విచ్చేసే భక్తులకు సరస్వతీ పూజకు ప్రత్యేకంగా గ్యాలరీ, అన్నప్రసాద వితరణకు ప్రత్యేక గ్యాలరీ, స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ప్రతినిధులు కృష్ణ సందీప్ శశి కుమార్ శర్మలు తెలిపారు. వేకువ జామునే 6 గంటల నుంచి ఈ ప్రత్యేక సరస్వతీ పూజలు ప్రారంభమవుతాయని వారు తెలియజేశారు.

## వాహనదారులు తప్పనిసరి ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించాలి

### విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ అవగాహన






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సరైన విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడంవల్ల నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని వాహనదారులు, ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ ప్రసాద్ సూచించారు. శనివారం కోర్ట్ చౌరస్తా వద్ద స్థానిక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ట్రాఫిక్ సిబ్బంది నిజామాబాద్ పోలీస్ కమీషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు వందన స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనదారులు ఏటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపైన వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థులు వాహనాల రద్దీ సమయంలో రోడ్డు దాటేటప్పుడు తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ వద్ద మాత్రమే దాటాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సరైన ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అదేవిధంగా వాహనదారులు జీబ్రా క్రాసింగ్ వద్ద స్టాప్ లైన్ కు ముందుగానే ఆపాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆకుపచ్చ, నారింజ, ఎరుపు రంగులు ఉపయోగిస్తూ వాహనదారులు ఎలా ముందుకు వెళ్లాలి, ఎదురుగా వచ్చే వాహనాలకు అడ్డుగా వాహనాలు నడపవద్దని తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. అలాగే మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, సీట్ బెల్టులపై అవగాహన కల్పించడం జరిగినది. మైనర్లు వాహనాలు నడపవద్దని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ ధరించి ప్రమాదాలను నివారించాలని సూచించారు. ట్రాఫిక్ జంక్షన్ల వద్ద రెడ్ సిగ్నల్ జంప్ చేయవద్దని ఎదురుగా వాహనాలకు దారి ఇవ్వాలని, ఓవర్ టేక్ చేసే ముందు తప్పనిసరిగా వాహనాలను గమనించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి తెలుసుకుని హర్షం వ్యక్తం చేశారు.

## ఏడుపాయల దుర్గమ్మను ముంచెత్తిన గంగమ్మ









మంజీర వరద నీటిలో మునిగిన ఏడుపాయల ఆలయం

పొంగిపొర్లుతున్న వనదుర్గా ప్రాజెక్టు-చెక్ డ్యాంలు-వంతెనలు

ఎల్లాపూర్ బ్రిడ్జిపై నుండి ప్రవహిస్తున్న నీరు

ఏడుపాయల-ఎల్లాపూర్ బ్రిడ్జ్ లపై రాకపోకలను బంద్ చేసిన పోలీసులు

వరదప్రవాహంలో కొట్టుకుపోయిన లడ్డూ ప్రసాదాల కౌంటర్ షెడ్డు - ప్రధాన ఆలయం ముందు రేకులు- క్యూ లైన్ గ్రిల్స్

ఇంత వరదనీరు చరిత్రలో ఎప్పుడూ రాలేదు

**అక్షరవిజేత,పాపన్నపేట :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గాభవానీ మాత అమ్మవారి ఆలయం పూర్తిగా మంజీరా వరద నీటిలో మునిగిపోయింది. ఎక్కడ చూసినా మంజీరా ప్రవాహం పొంగిపొర్లుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి, ఏడుపాయల మూడు బ్రిడ్జ్ ల పైనుండి ఉధృత రీతిలో మంజీరా పొంగిపొర్లుతూ పరవళ్ళు తొక్కుతోంది. సింగూర్ డ్యాం నుండి లక్ష ఆపై క్యూసెక్కుల నీటిని వదలడంతో మంజీరా ఉగ్రరూపం దాల్చింది. సింగూర్ నుండి నీటి విడుదల కావడం, ఇతరత్రా నక్క వాగు తదితర ప్రాంతాల నుండి భారీ వర్షం ద్వారా భారీ వరద నీరు ఏడుపాయలకు చేరుకొని ప్రవహిస్తుంది. ఏడుపాయలలో వరద ప్రవాహానికి లడ్డు-పులిహోర ప్రసాదాల విక్రయశాల షెడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. దుర్గాదేవి అమ్మవారి ప్రధాన ఆలయం ముందు ఉన్న రేకులు సైతం, క్యూ లైన్ గ్రిల్స్, ఆలయం గ్రిల్స్ ఇతరత్రా వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయి. వరద వల్ల ఆలయానికి భారీ నష్టం జరిగింది. ఎల్లాపూర్ మంజీరా బ్రిడ్జి పై నుండి నీరు ప్రవహిస్తుంది. దీంతో ప్రజల భద్రత దృష్ట్యా ఎల్లాపూర్ వంతెనపై నుండి రాకపోకలను పోలీసులు నిషేధించారు. ఏడుపాయల బ్రిడ్జ్ ల పైనుండి రాకపోకలను నిలిపివేస్తూ పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. చరిత్రలో ఇంత పెద్దగా ఎన్నడూ వరదనీరు రాలేదని, ఎప్పుడూ ఏడుపాయల అమ్మవారి ఆలయం, ఎల్లాపూర్ బ్రిడ్జ్ లు నీటమునిగిన దాఖలాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

## సోషల్ వెల్ఫేర్ జిల్లా పరిషత్ స్థలాల అన్యాక్రాంతంపై కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ ఫిర్యాదు

### చిలకలూరిపేట నెహ్రూ నగర్ సమస్యపై స్పందించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా



**అక్షర విజేత నెహ్రూ నగర్ :** చిలకలూరిపేట పట్టణంలోని నెహ్రూ నగర్ ప్రాంతంలో జిల్లా పరిషత్ సోషల్ వెల్ఫేర్ విభాగం ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసిన స్థలాలు అన్యాక్రాంతమైన నేపథ్యంలో, ఈ రోజు జరిగిన ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సమావేశంలో ఈ సమస్య చర్చకు వచ్చింది. ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ ఈ సమస్యను సమావేశంలో ప్రస్తావించారు. అనంతరం, అడపా మోహన్ మాదిగ పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాను వ్యక్తిగతంగా కలిసి అర్జీని సమర్పించారు. అర్జీని పరిశీలించిన కలెక్టర్ కృతికా శుక్లా తక్షణమే ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కలెక్టర్ వెంటనే చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ ఇచ్చి, సమస్య పరిష్కారంపై ఫోన్ ద్వారా కూడా చర్చ జరిపారు. అనంతరం, కలెక్టర్ ఇచ్చిన ఎండార్స్ కాపీలను చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ కి అందజేసినట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా అడపా మోహన్ మాదిగ మాట్లాడుతూ, స్థానికంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజల భూసంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ తక్షణమే స్పందించడంపై ఎమ్మార్పీఎస్ హర్షం వ్యక్తం చేసింది.

## బీసీ రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే

### బీసీ రిజర్వేషన్లు దేశ చరిత్రలోనే తలమానికం

### సాహసోపేతమైన నిర్ణయం.

### రిజర్వేషన్లను అడ్డుకుంటే బీజేపీ బిఆర్ఎస్ కు గుణపాఠం తప్పదు.

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** దేశంలో దేశ చరిత్రలోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం అభినందనీయమని బిసి రిజర్వేషన్ ఘనత కాంగ్రెస్ దే నని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే కాక తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన బీసీలకు స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు పేద ప్రజల ఆశాజ్యోతి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జో డో యాత్ర సందర్భంగా కాశీ నుంచి కన్యాకుమారి వరకు చేపట్టిన పాదయాత్ర ద్వారా దేశంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అడుగు అడుగున ప్రజలతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై కుశలంగా నిశితంగా పరిశీలించిన రాహుల్ గాంధీ తోపాటు సోనియాగాంధీ కామారెడ్డి ఎన్నికల బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ లో భాగంగా చేస్తున్న ఇచ్చిన హామీ మేరకు మాటకు కట్టుబడి 42% రిజర్వేషన్ అమలు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొంతమంది టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన బిసి వ్యతిరేకవాదులు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి సహకరించకుండా బీసీ బిల్లు ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంటులో బీసీ బిల్లుకు ఆమోదం తెలపకుండా బిజెపి పార్టీ నాయకులు తెలంగాణ నుంచి గెలుపొందిన 8 మంది ఎంపీలు బీసీల పట్ల చిత్తశుద్ధి చూపకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే బీసీలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలను ఈ రాష్ట్ర ప్రజలు పార్లమెంటుకు పంపిస్తే బిజెపి ఎంపీలు ఢిల్లీలో ఐ డ్రామా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా చేసినా కూడా టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీల నాయకులు మద్దతు తెలుపకుండా కుటీలకు కుతంత్రాలకు పాల్పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ధర్నాకు ఎందుకు బిజెపి పార్టీ టిఆర్ఎస్ పార్టీ అఫ్ నాయకులు మద్దతు ప్రకటించలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన మాట ప్రకారం ఎంతో నిశితంగా ఎక్కడ పొరపాటు లేకుండా కులగణ సర్వేను చేపట్టి బీసీల రిజర్వేషన్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ బీసీలకు 42 శాతం కేటాయించడం జరిగిందని అన్నారు. దేశంలో ఒక తమిళనాడు రాష్ట్రం తప్ప మిగతా రాష్ట్రాలలో ఎక్కడ కూడా ఇలాంటి గొప్ప నిర్ణయం ఏ రాష్ట్రం కూడా చేపట్టలేదని తెలంగాణ రాష్ట్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గానికి చెందినప్పటికీ ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42% రిజర్వేషన్కు కట్టుబడి పని చేస్తున్నాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ సోనియాగాంధీ తదితర పెద్దలకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం తీసుకున్న ఈ నిర్ణయం చూసి బిజెపి పాలిత రాష్ట్రాలు బుద్ధి నేర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. తప్పుడు కేసులు పెట్టి బీసీల రిజర్వేషన్ బిల్లును కోర్టు కేసులు వేసి అడ్డుకుంటే టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి బీసీ ప్రజలు చైతన్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మరొకసారి నిరూపించడం జరిగిందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో వనపర్తి జిల్లాల్లో వివిధ బిసి కుల సంఘాల నాయకులు ఐక్యమత్యంతో ఉండాలని కొంతమంది దుర్మార్గులు చేస్తున్న కుట్రలు కుతంత్రాలను తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ పెబ్బేరు గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు యుగేందర్ గౌడ్, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ వనపర్తి మండల అధ్యక్షులు రవి కిరణ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, వనపర్తి పట్టణ మాజీకౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

## బాపూజీ కలలుగన్న తెలంగాణ నిర్మిద్దాం

### తెలంగాణ పేద ప్రజల బతుకులు మారడమే ఆయన చివరి లక్ష్యం

### కొండా లక్ష్మణ్ బాపూజీ కి జయంతి సందర్భంగా టీజేయు నివాళి

### బింగి స్వామి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



**అక్షర విజేత గజ్వేల్:** కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా గజ్వేల్ లో ఆయన విగ్రహానికి బింగి స్వామి టీజేయు ప్రధాన కార్యదర్శి తో పాటు వివిధ పార్టీ నాయకులు సామాజిక కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన పేరు వినగానే మనసులో ఒక ఉత్సాహం, ఒక గౌరవం, ఒక గర్వభావం కలుగుతుందన్నారు. తన జీవితం మొత్తాన్ని తెలంగాణ తల్లి కోసం అంకితం చేసిన వీరుడు బాపూజీ. చిన్న వయసులోనే స్వాతంత్ర్య పోరాటంలో జైలుకెళ్లిన ఆయన, చివరి వరకు ప్రజల హక్కుల కోసం పోరాటం ఆపలేదనీ. పదవులు, సుఖసౌకర్యాలు వదిలేసి కేవలం తెలంగాణ సాధనే తన లక్ష్యమని నిరూపించిన మహానుభావుడన్నారు. మనం తెలంగాణ రాష్ట్రం పొందినప్పుడు ఆయన శరీరం ఇక్కడ లేనప్పటికీ ఆయన ఆత్మ, ఆయన ఆశయం ప్రతి గల్లీ, ప్రతి గుండెలో వినిపించాయనీబాపూజీ గొప్పతనం ఏంటంటే ఆయన తన చివరి శ్వాస వరకు నా తెలంగాణ నా భూమీ నా ప్రజలు అనే నినాదం గుండెల్లో పెట్టుకున్నారనీ మనలో ప్రతి ఒక్కరం ఆయన చూపించిన మార్గంలో నడిస్తే, నిజాయితీగా, త్యాగంగా, సమాజానికి అంకితమై పని చేస్తే అదే ఆయనకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ జయంతి సందర్భంగా మనమందరం ఒక ప్రతిజ్ఞ చేద్దాం బాపూజీ కలల తెలంగాణను నిర్మిద్దాం, ప్రజలతో ఉండే పాలనను నిలబెట్టుదాంఅన్నారు ఈ కార్యక్రమంలో టీజేయు గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు గుడాల శేఖర్ గుప్తా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ గజ్వేల్ జనరల్ సెక్రెటరీ ఎల్లం రాజు,నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కీసర శ్రద్ధ జూనియర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

### ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ సుజాత..



**అక్షర విజేత,కీసర :** మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసరలో తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మను పురస్కరించుకొని కీసర శ్రద్ధ జూనియర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపక బృందం, కళాశాల నిర్వహణ సమన్వయంతో ఈ కార్యక్రమం ఆనందోత్సాహాలతో సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కీసర మాజీ ఎంపీపీ సుజాత, కళాశాల ప్రిన్సిపల్ మదర్, వైస్ ప్రిన్సిపల్ నరసింహ హాజరై విద్యార్థినులను ప్రోత్సహించారు. సుజాత మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయ పండుగలలో బతుకమ్మకు ప్రత్యేక స్థానం ఉందని, పూలతో చేసే ఈ పండుగ స్త్రీ శక్తి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు ఇలాంటి పండుగలను తరతరాలకు పరిచయం చేయాలని సూచించారు. ప్రిన్సిపల్ మదర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాక, సమాజంలో ఐక్యత, సౌభ్రాత్రుత్వాన్ని పెంపొందించే గొప్ప ఉత్సవమని అన్నారు. కళాశాలలో ప్రతీ విద్యార్థి ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలలో పాల్గొని సంస్కృతిని నిలబెట్టాలనిపిలుపునిచ్చారు. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో హాజరై పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఎత్తిపట్టుకొని పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ కళాశాల ఆవరణను సందడితో మార్మోగించారు. బతుకమ్మ చుట్టూ కూయిలి, తాళాలు మోగించి విద్యార్థినులు పాటలు పాడటం, ఆటపాటలతో సందడి చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం రంగురంగుల పూలతో, విద్యార్థుల ఆనందోత్సాహాలతో పండుగ వాతావరణంగా మారిపోయింది.

## భాగ్యరధి కాలేజీలో బతుకమ్మ సంబరాలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ భగ్యరాధి డిగ్రీ కాలేజీలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ పద్ధతిలో బతుకమ్మను అందంగా అలంకరించి, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ పండుగ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రాంగణం బతుకమ్మలతో, పూల సువాసనలతో కళకళలాడింది. కార్యక్రమానికి ప్రధానాధ్యక్షులుగా కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. అలాగే బోధనా మరియు బోధనేతర సిబ్బంది అందరూ ఈ వేడుకలో భాగమై, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ "బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే పండుగ. ఇలాంటి సంప్రదాయ వేడుకలు విద్యార్థులలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడంతో పాటు, ఐక్యతను పెంచుతాయి" అని అన్నారు. డైరెక్టర్ నల్ల జయశంకర్ గౌడ్ మాట్లాడుతూ "విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా, సంప్రదాయాలు, సంస్కృతి పట్ల ఆసక్తి చూపడం ఎంతో ఆనందకరం. ఈ తరహా కార్యక్రమాలు మన సంస్కృతిని తరతరాలకు అందిస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేస్తూ ఆనందోత్సాహాలతో కాలేజీ ప్రాంగణాన్ని సందడిగా మార్చారు.

## శ్రీ లలితా పరమేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు



**అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి శరన్నవరాత్రి ఉత్సవాలను పరిష్కరించుకొని భక్తులు శనివారం అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. స్వామి వారికి ఉదయం 5 గంటలకు నిత్య పూజా కార్యక్రమం చేసి 10 గంటలకు మన్యసూక్తం హోమం నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఐదు గంటలకు శ్రీ లలితా సహస్రనామ పారాయణము జరిపించారు. ఉత్సవంలో భాగంగా శనివారం అమ్మవారు శ్రీ లలితా పరమేశ్వరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించి మొక్కలు తీర్చుకున్నారు. అన్నపూర్ణ సత్రంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో 800 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్రావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఉప ప్రధాన అర్చకులు మురళీమోహన్ శర్మ,ఆలయ అర్చకులు,సిబ్బంది, గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలు

### కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం



**అక్షర విజేత, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 110 జయంతి వేడుకలను పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద చేనేత సహకారం సంఘం ఎదుట కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పాలాభిషేకం చేపట్టిన పద్మశాలి కులస్తులు పూలమాలవేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని, ఆయన సేవలు ఆదర్శంగా తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెందు రమేష్, ఆడెపు శ్రీకాంత్, బైరి సహదేవ్ ,బైరి శివానందం, చేరాల రోహిత్, గాజుల మల్లేశం, బైరి రాజామౌళి, చేరాల కిషన్, చందనాల నాగరాజ్, పద్మశాలి కులస్తులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా చండీ హోమ కార్యక్రమం





**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ విరాట్ మధ్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో దుర్గ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రుథ్వికులతో చండి హోమం, అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి విశిష్ట పూజలు చేశారు. లోక కల్యాణార్థం చండీయాగం నిర్వహించారు. యాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి చెన్నోజు గణేష్ చార్యులు నిర్వాహకులు మాట్లాడుతూ దుర్గామాత నవరాత్రుల సమయంలో చండీ హోమం అనేది ఒక ముఖ్యమైన శక్తి పూజా హోమమని, దీనిని మహా కాళి, మహా లక్ష్మి, మహా సరస్వతి స్వరూపమైన చండీ దేవిని ఆవాహన చేయడానికి నిర్వహిస్తారన్నారు. ఈ హోమం ద్వారా భక్తులు అడ్డంకులు, ప్రతికూల శక్తుల నుండి విముక్తి పొంది, దీర్ఘకాలిక ఆరోగ్యం, సంపద, శ్రేయస్సు, విజయం, జ్ఞానాన్ని పొందుతారని పేర్కొన్నారు

# శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనమిచ్చిన కాకరపల్లి దుర్గామాత....





## ఘనముగా దుర్గా మల్లేశ్వరి స్వామి వారి కళ్యాణం జరిపించిన ఆలయ కమిటీ.

**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం,కోటనందూరు మండలం, కాకరాపల్లి గ్రామంలో శ్రీ కనకదుర్గ ఆలయంలో 6వ రోజు ప్రధాన అర్చకుడు జయంతి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వాసం రామకృష్ణ సాయి దంపతులచే గణపతి పూజ, పంచామృతభిషేకములు, అలంకరణ, హారతి, అనంతరం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా వందలాదిమంది భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీక రించి ఆశీస్సులు పొందారు. అనంతరం అంగరంగ వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణం జరిగినది. ఈ కార్యక్రమంలో వాసం నాగేశ్వరరావు పద్మ దంపతులు కళ్యాణ కర్తలు గా వ్యవహరించగా స్వామి అమ్మవార్లకు కంకణ దారుణ, యజ్ఞోపవేతం, కన్యాదానం, జిలకర బెల్లం, మాంగల్య ధారణ, తలంబ్రాలు, కళ్యాణ దండలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఈరోజు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వడం, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి కళ్యాణం జరగడం చాలా ఆనందంగాయకమని, ఈ ఆలయంలో కళ్యాణం జరగడం మొదటిసారి కావడం తో భక్తులు తన్మయత్వం పొందారని ఇలాగు ప్రతి సంవత్సరం జరిపిస్తామని ఈరోజు జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి దేవి ఆశీస్సులు నిండుగా ఉంటాయని తెలియజేస్తూ ఈ అమ్మవారి పూజించడం వలన అనుకున్న కోర్కెలు నెరవేరుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసం నాగేశ్వరరావు, సామినీడి కృష్ణార్జున, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో అవగాహనతో అనేక ప్రయోజనాలు....







**అక్షర విజేత కోటనందూరు :** కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం కోటనందూరు పీఎం ఎస్ హెచ్ ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఒకేషనల్ ఎడ్యుకేషన్ కూడా ఉన్నది తద్వారా విద్యార్థులకు రెగ్యులర్ కోర్స్ తో పాటు రిటైల్, ఎలక్ట్రానిక్స్, ట్రేడ్లలో విద్యార్థులకు దసరా సెలవుల్లో ఇంటర్న్ షిప్ కూడా అమలు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు జీకేఎస్ఎస్ అప్పారావు అన్నారు. స్థానిక విక్టరీ బజార్లో రిటైల్ ట్రేడ్ వారికి, ఎలక్ట్రానిక్స్ వారికి స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ మరియు థియేటర్లో శ్రీనివాసరావు ఎలక్ట్రికల్ మెకానిక్ దగ్గర ఒకేషనల్ ఎడ్యుకేషన్ టీచర్లు ఎన్ మురళి, భారతీ లు ఆధ్వర్యంలో ప్రాక్టికల్ శిక్షణ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. వృత్తి విద్యల్లో అవగాహనతో విద్యార్థులు అదనపు ప్రయోజనాలు పొందవచ్చు అని అన్నారు.

# సిబియం చర్చిలో విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమం....




**అక్షర విజేత కోటనందూరు. :** చిన్నపిల్లలు ప్రభువుకు తగినట్టుగా నడుచుకుంటే భవిష్యత్తులో మంచి ప్రయోజకులు అవుతారని సిబియం చర్చ్ సంఘ ప్రెసిడెంట్ ఎన్ సురేష్ కుమార్ బాబు అన్నారు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, కోటనందూరు కెనడియన్ బాప్టిస్ట్ మిషనరీ చర్చిలో సండే స్కూల్ పిల్లలకు దేవునికి మహిమ కరంగా జీసస్ అండ్ కిడ్స్ టీం ఆధ్వర్యంలో విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమాలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమాన్ని స్థానిక సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ ఎం మరిడియ్య ప్రార్థన చేసి ప్రారంభించిన అనంతరం పిల్లలకు ఉదయం నుండి సాయంత్రం వరకు చక్కటి పాటలు, కథలు, నృత్యాలు ద్వారా దేవుని యొక్క విషయాలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా దేవుని మందిరంలో గడిపి దేవుని జ్ఞానమును పొంది యున్నారు. ఈ సందర్భంగా సంఘ ప్రెసిడెంట్ సురేష్ కుమార్ బాబు మాట్లాడుతూ దేవునిలో నిలిచి ఉంటే మనకు లభించే ఆశీర్వాదములు దైవిక లక్షణములు తెలుసుకుంటారని, చిన్నప్పటినుండే దేవునిపై ఆధారపడితే పెద్దవాడైన తర్వాత ఈ సమాజంలో అనేక మందికి మాదిరిగా ఉంటారని తెలియజేశారు. అనంతరం సండే స్కూల్ సూపర్వైజర్ ఎన్ చిన సత్యనారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విబిఎస్ కార్యక్రమాన్ని నడిపిన కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వినోద్ కుమార్ అండ్ టీం, ఫీల్డ్ కౌన్సిల్ సెక్రెటరీ నందిక జాన్ విక్టర్ మాస్టారు, సెక్రెటరీ అల్లు అప్పలకొండ, ట్రెజరర్ కొరుప్రోలు కన్నబాబు, జాయింట్ సెక్రెటరీ నందిక రాము, జాయింట్ ట్రెజరర్ జి ఏసురత్నం, నందికి పెద సత్యనారాయణ, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్ డి ఏ ప్రభుత్వం. సామాన్యుల పై తగ్గనున్న పన్ను భారం - మున్సిపల్ చైర్మన్ రఫాని




**అక్షర విజేత చిలకలూరిపేట :** మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు జరిగిన సూపర్ జిఎస్టిసూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సవరించిన జీఎస్టీ ద్వారా సామాన్యులపై భారం తగ్గించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సామాన్యులపై పన్ను భారం పడుతూనే ఉంది. సవరించిన జిఎస్టి విధానాల వల్ల ప్రజలకు నిత్యవసర సరుకులతో పాటు అనేక రకమైన వస్తువుల పై ధరలు తగ్గాయి దీనివలన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. వినియోగదారులకు సరుకులు, సేవల అసలు ధర ం పన్ను అనే తేడా స్పష్టంగా తెలుస్తుంది. ముందుగా ఒకే వస్తువుపై దశలవారీగా పన్నులు వేసేవారు (ఉత్పత్తి, హెూల్‌సేల్, రీటైల్ స్థాయిల్లో). జిఎస్టిలో ఆ డబుల్ టాక్సేషన్ తొలగిపోవడంతో వస్తువుల ధరలు తగ్గాయి. ఫలితంగా వినియోగదారుడు సరుకులు తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. ఈ జీఎస్టీ గురించి ప్రజలకు ధరల్లో వచ్చిన మార్పుల గురించి ప్రతి షాపులో అమలుపరుస్తున్న జిఎస్టి వివరములను ఆయా షాపుల ముందు ధరలను ప్రదర్శించేలా చర్యలు తీసుకునేలా శాసనసభ్యులు ప్రతిపాటి పుల్లారావు తో చర్చించి అమలుపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు , డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ జిఎస్టి సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చిక్కులు లేని ప్రజా రవాణా సౌకర్యమే మా ధ్యేయం అంటున్న ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** అధికారులు ఆదేశాలిచ్చి పనిచేయడం అందరికీ తెలిసిన విషయం, కానీ అందుకు భిన్నంగా వాడికారి స్వయంగా తానే రంగంలోకి దిగి చక్కబెడుతున్నారు. నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి గా పనిచేస్తున్న శంకర్ రాజు తీరు ప్రత్యేకము. సమస్య ఎక్కడ ఉంటే ఆయన అక్కడ ఉంటారు. అంతే కాదు ఎంతటి సమస్య ఐనా సరే పరిష్కారం చేయడం ఆయన సొంతం. జూబ్లీ బస్ స్టాండ్ రోడ్లు ట్రాఫిక్ జామ్ కావడంతో వెంటనే స్పందించిన ఆయన రంగంలోకి దిగి క్లియర్ చేశారు. వాహనాలను దారి మళ్లించడం ట్రాఫిక్ అంతరాయం కలిగించే వాటిని తొలగించడం, ప్రజా రవాణాకు ఎటువంటి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టారు. స్వయంగా ఆయనే రంగంలోకి దిగి వాహన రాకపోకలను నియంత్రిస్తూ ట్రాఫిక్ చిక్కులు లేకుండా చర్యలు చేపట్టారు. మరోవైపు ఆర్టీసీ వాహనాల విషయంలో కఠినంగా వ్యవహరించా రంటే ఆయన అధికార అర్థం చేసుకోవచ్చు. సుమారు మూడు కిలోమీటర్ల మేరకు ట్రాఫిక్ స్పందించగా ఆయన చొరవ తీసుకుని కేవలం నిమిషాల్లోనే ట్రాఫిక్ చిక్కులకు చెక్ పెట్టారు.

# రావణాసుర వధను నిలిపివేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న రావణాసుర వధ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేయాలని ఉమ్మడి దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ, హిందూ ఉత్సవ కమిటీ పేరుతో బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ అనుబంధ సంస్థలు వ్యాపారులు, రాజకీయ నాయకుల వద్ద అక్రమ వసూళ్లు చేస్తున్నారు అని ఆరోపించారు. ద్రావిడ చక్రవర్తి, లంకాధిపతి దశగ్రీవుడైన రావణాసురుడిని దహనం చేయడం ద్వారా మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని, అదేవిధంగా వాయు కాలుష్యం, ధ్వని కాలుష్యం పెరిగి ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని పేర్కొన్నారు. అన్నదమ్ముల్లా మతసామరస్యంతో పండగలు జరుపుకోవాలని, సంప్రదాయాలను కాపాడాలని కోరారు. ఇట్టి రావణాసుర వధకు అనుమతులు ఇవ్వకూడదని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, చిలుక రాజనర్సు, ప్రధాన కార్యదర్శి గోమాస రాజం, సలహాదారులు ఉంద్రాల్ల మల్లయ్య, బత్తుల రాజలింగు, ఉపాధ్యక్షులు ఆకునూరి రాజకుమార్, కామెర దుర్గయ్య, కారేంగుల మల్లేష్, అంగూరి సుభాష్, కార్యదర్శులు ఏలుక ఆకాష్, కాలేపల్లి నవీన్, గౌరవ సభ్యులు పట్నం చక్రధర్, పాముల రాజలింగు, నంది కొమురయ్య తదితరులు పాల్గొన్నారు....

# ఫిట్నెస్ శిక్షణలో న్యూట్రిషన్, స్లీప్ ముఖ్యం న్యూట్రిషనిస్ట్ మౌనిక మైతి




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలో నవరాత్రి వేడుకల్లో మన స్పందన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కర్ర సాము శిక్షణ శిబిరం ముగింపు వేడుకలకు న్యూట్రిషనిస్ట్ మరియు ఫిట్నెస్ కోచ్ మౌనిక మైతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామం, న్యూట్రిషన్, మరియు సరైన నిద్ర అనేవి తప్పనిసరి అని స్పష్టం చేశారు. శిక్షణలో ఐదు రోజులపాటు పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసి, వ్యాయామం మరియు ఫిట్నెస్ విధానాలను సాధనలో పెట్టినప్పుడు వాటి ఫలితాలను ప్రత్యక్షంగా అనుభవిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్ర సామి మాస్టర్ వాసు రామస్వామి, కొరియోగ్రాఫర్ శ్రీకాంత్ గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలలితాత్రిపురసుందరీ దేవీ అలంకారంలో వనదుర్గాదేవి

## అమ్మవారికి మహిళలు కుంకుమార్చన- విశేష పూజలు




**అక్షరవిజేత,పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లో దేవీశరన్నవ రాత్రుల మహెూత్సవాలు వైభవోపేతంగా అంగరంగవైభవంగా దుర్గానామస్మరణలతో భక్తితన్మయంతో మారుమ్రోగుతున్నాయి. దేవీశరన్నవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఆరవరోజైన శనివారం ఉత్సవ మండపంలో శ్రీలాలితాత్రిపురసుందరీ దేవి- క్యాత్యాయనీ దేవీ అమ్మవారు అలంకారంలో పట్టువస్త్రంలో వనదుర్గాదేవి భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం ఉదయం ఆలయ రాజగోపురంలో ఉత్సవమూర్తి దుర్గాభవాని అమ్మ వారికి,గోకుల్ షెడ్ లోని ఉత్సవ మండపంలో శ్రీలాలితాత్రిపురసుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గాదేవి అమ్మవారికి వేద బ్రాహ్మణ పండితులు ఆర్ శంకర్ శర్మ, మురళీధర్ శర్మ, రాజేశ్వర్ శర్మ ల ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవ మండపంలో వేద పండితులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అమ్మవారికి కుంకుమార్చన తదితరులు పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తుల పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. ఏడుపాయల్లో దేవీ శరన్నవరాత్రుల మహెూత్సవాలతో ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. ఏడుపాయల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది పకడ్బందీగా చర్యలు చేపట్టారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది ఉద్యోగాలు, రైతులకు రుణ మాఫీ చేసింది

## కామారెడ్డి డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే 65 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తుందని డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు అన్నారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంప గోవర్ధన్ ఎన్నికల్లో టికెట్ రాక మతిస్థిమితం తప్పి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ ప్రభుత్వమని మాట్లాడి తన పరువు తన పార్టీ పరువు తీసుకుంటున్నారని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పేదలకు నియోజకవర్గానికి 10 ఇండ్లు కూడా ఇవ్వలేదన్నారు. అలాగే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలేదని, నోటిఫికేషన్ ఇవ్వాలి పేపర్ లీకులు చేసి సరిపెట్టుకోవాలి అంతే తప్ప ఉద్యోగం మాత్రం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో 65 వేల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. పేదలకు సన్న బియ్యం అందిస్తుందని అన్నారు. నియోజకవర్గానికి 3500 పేదలకు ఇంద్రమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, అలాగే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని తెలిపారు. అసమర్థ అంటే మీరు అద్దం ముందు నిలబడి చూసుకున్నట్టు ఉంటుందన్నారు. ప్రభుత్వంపై విమర్శించే అవకాశం ఇవ్వకుండా పాలన అందిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో దోపిడి తప్ప అభివృద్ధి జరగలేదని, వారి కుటుంబం మొత్తం రాష్ట్రాన్ని దోచుకుంటే ఎమ్మెల్యేలంతా నియోజకవర్గం దోచుకున్నారని ఆయన మండిపడ్డారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కనివిని ఎరుగని రీతిలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పండ్ల రాజు, కారంగుల అశోక్ రెడ్డి, ఐరేని సందీప్, గోనే శీను, గుడుగుల శీను, పంపరి లక్ష్మణ్, షేరు, అంజద్, లడ్డు, సత్యం, జమీల్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్, అందెల శ్రీరాములు యాదవ్




**అక్షర విజేత మహేశ్వరం :** ప్రజా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అందెల

మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ, విగ్రహ ఆవిష్కరణ మహెూత్సవంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్, . మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పదవులను సైతం లెక్కచేయని త్యాగాధనుడు అతను ఒక్కడేనని, మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి, బడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక బాపూజీ,ని కొనియాడారు. అనంతరం పద్మశాలి సంఘం కమిటీ సభ్యులు అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల్ ఎంపీపీ కుండే వెంకటేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజు ముదిరాజ్, మండల్ మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, చింటూ, పద్మశాలి సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బతుకమ్మపండగకునియోజకవర్గంలోనిగ్రామాలన్నింటినీ బురద లేకుండా చూడాలి

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి




**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం ప్రభుత్వంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించాలని గణపురం మండల కేంద్రంలో ఉన్న బతుకమ్మ స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది.దాంట్లో బురద కాకుండా శూర పోయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. బతుకమ్మ సంబరాలు ఒక్క గణపురంలోనే జరగవునియోజకవర్గ%శీ% మొత్తం బతుకమ్మ సంబరాలు జరుపుకుంటారు.కనుక నియోజకవర్గంలోబురదమయంగా ఉండే ప్రతి చోట ఎమ్మెల్యే నిధుల నుండి బురద కాకుండా సుర పోయించాలని ధర్మ సమాజ్ పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం. బతకమ్మ సంబరాలకు సంబంధించి ఒక్క రూపాయి కూడా కాంగ్రెస్ గవర్నమెంట్ కేటాయించలేదు.పంచాయతీ కార్యదర్శుల నెత్తి మీద పెట్టి వదిలేశారుఘనంగా సంబరాలు జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేస్తే దాని అర్థం ఏంటి డి.ఎం.ఎఫ్.టి నుండి నిధులు కేటాయిస్తే బాగుండేది కాంగ్రెస్ ప్రభుత్వానికి ముందు చూపు లేదు కనుకనే సరైన కల్లాలు లేక యాసంగీలో రైతుల వడ్లు తడిసినవి.బురకాయల గూడెం శివారులో మామిళ్ల గడ్డ ఆయకట్టు రోడ్డు లేక రైతులంత బురదలో నడిచే పరిస్థితి దాపురించింది.సరైన బతుకమ్మ ఆట స్థలాలు లేవు, కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామపంచాయతీలో బురదగా ఉండే ప్రదేశంలో కాంక్రీట్ సుర పోపించి బురద లేకుండా చేయాలని బతుకమ్మ ఆడుకునే వారందరికీ ఆనందాన్ని పంచాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# మిస్సింగ్ కేసును 24 గంటల్లో చేదించిన ఆండ్ర పోలీస్




**అక్షర విజేత మెంటాడ:** మండలంలోని కుంటినవలస గ్రామంలో ఈ నెల 20న ఉషశ్రీ (18) తల్లి సూరమ్మ, తండ్రి శ్రీను కనిపించకపోవడంతో ఐదు రోజుల వరకు వెతికి ఆండ్ర పోలీస్ స్టేషన్ కు తల్లితండ్రులు 26 శుక్రవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఆండ్ర పోలీస్ వారు కేసు నమోదు చేసి 24 గంటల్లో విస్తృతంగా గాలించి తల్లిదండ్రులకు ఉషశ్రీని అప్పచెప్పారు. ఆండ్ర పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ వెంకటరమణ చెప్పిన వివరాలు ప్రకారము ఉషశ్రీ సాలూరు ఫ్రేమ్ ఆస్పటల్ లో ఎం ఎల్ టి ట్రైనింగ్ కోసం కుంటి ని వలస నుండి సాలూరు ప్రతిరోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తుందని ఈ నెల 20న వెళ్లి ఇంటికి రాకపోవడంతో ఐదు రోజుల వరకు వెతికి 26శుక్రవారం తల్లిదండ్రులు ఫిర్యాదు చేయగా శనివారం 27న మిస్సింగ్ అయిన ఉషశ్రీని 24 గంటల్లో వాళ్ల తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

# కాప్రా లో విట్టల్ నాయక్ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రు ఉత్సవాలు





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం పరిధిలోని నాయక్ నగర్ బంజారా కాలనీలో మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఏర్పాటుచేసిన శ్రీ భవానీ మాత పూజా కార్యక్రమం లో పాల్గొన్న లోక్ సత్తా రాష్ట్ర యువసత్త అధ్యక్షులు బొర్రా శివరామ కృష్ణ. విఠల్ నాయక్ అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బి శివరామ కృష్ణ మాట్లాడుతూ - మిత్రులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ఆత్మీయ ఆహ్వానం మేరకు ఈరోజు నాయక్ నగర్ బంజారా కాలనీలో ఏర్పాటు చేసిన శ్రీ భవానీ మాత దర్శనం చేసున్నానన్నారు. ఈరోజు మహాలక్ష్మి అలంకరణ లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి దివ్యాశీస్సులు పొందానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు. రాష్ట్ర ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి, జి సత్యనారాయణ, హరిబాబు, జి కృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పూజా సామాను అందజేత



**అక్షరవిజేత ,గణపురం:** గణపురం మండలంలోని ధర్మారావుపేట శ్రీ ఉమా మహేశ్వర స్వామి దేవాలయంలొ జరుగుతున్న దేవి శరన్నవరాత్రులకు ఉత్సవానికి సరిపడా పూజ సామాను అక్కపెల్లి మల్లయ్య రాజేశ్వరి అక్కపెల్లి రామకృష్ణ సంధ్య రాణి దంపతులు అందించడం జరిగింది వారికి ఆలయ అర్చకులు కిషన్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా ఉత్సవ నిర్వాహకులు సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలొ సేవ సమితి సభ్యులు ఆకుల దామోదర్, దూలం శంకర్, బెనికి రాజేందర్, ఆకుల లావణ్య, గణేష్, రాజ్ ,రఘునందన్, రామ్, రక్షిత్, కృషిత తదితరులు పాల్గొన్నారు.

# పట్నం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దుర్గామాత అమ్మవారినీ దర్శించుకుని మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి పనులు 89.50 లక్ష రూపాయలతో 80 ఫీట్ల రోడ్డును, మూడవ వార్డులో బ్రెట్టాలియన్ కమాండెంట్ ఎస్.డి.జమీల్ భాష విజ్ఞప్తి మేరకు నిధులు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేత కప్పరి చందు, మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పాండురంగారెడ్డి, మహిపాల్, ఈసీ శేఖర్ గౌడ్ మామ, బర్ల జగదీశ్వర్ యాదవ్, తాళ్ల మహేష్ గౌడ్, కేవీ రమేష్ రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం





**అక్షరవిజేత, రాయికల్:** "కమలాకుచచూచుకకుంకుమతో! నియతామణి తాతులనీలతనో! కమలాయతనలోచనా శైలపతే! విజయ్ భవ వెంకట శైలపతే!" అని నిత్యం సుప్రభాత సేవతో కొలుస్తున్న శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం రాయికల్ పట్టణ కేంద్రంలో సంఘమిత్ర శివాజీ రైతుయూత్ ఆధ్వర్యంలో శనివారం రోజున దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మంటపంలో శ్రీ స్వామి వారికళ్యాణ వేడుకను ఘనంగానిర్వహించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి కళ్యాణం తిరుమల తిరుపతి దేవస్థానం నుండి తెచ్చిన ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించి అగమశాస్త్రోక్తంగావేదమంత్రోచ్చారణలతో వేములవాడ దేవస్థాన వేదపండితుడు మరిగంటి గిరిధరచార్యులు, యాదాద్రి దేవస్థాన పురోహితులు మరియు ఏం. రామకృష్ణచారి వైష్ణవ వైదిక నిర్వహణలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా వైభవోపేతంగా జై శ్రీమన్నారాయణ! జై జై శ్రీమన్నారాయణ! గోవిందా! గోవిందా! అంటూ భక్తులు నామస్మరణ చేస్తూ ఉండగా కళ్యాణం జరిపించారు. కళ్యాణ అనంతరం సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో మహా ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అనేకమంది భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. కళ్యాణ కార్యక్రమంలో అర్చకులు వెంకటకృష్ణ, శ్రీనివాస్ మరియు ఆచార్య బృందం,సంఘమిత్ర యూత్ సభ్యులు,భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా మండల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

పొంగిపొర్లుతున్న వాగులు వంకలు దాటరాదు

శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదు

నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల గ్రామాల ప్రజలు భారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని నవాబు పేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ అన్నారు. శనివారం నవాబ్ పెట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, మండలంలోని చించల్పేట్, అక్నాపూర్, అత్తాపూర్, గంగ్యాడ, పూలపల్లి ఈ గ్రామాల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి గ్రామానికి వాగులు నిండి పొర్లుతున్నాయని ప్రజలు ఎటు పరిస్థితిల్లో వాగులు దాటే ప్రయత్నం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా మిగతా గ్రామాల్లోని ప్రజలు కూడా గ్రామాలలోని పాడుబడ్డ ఇండ్లలో ఉండకుండా ఇనుప స్తంభాలను ముట్టుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు వర్షాలు నిండుకుండల్లా కురిసిన పొలాల దగ్గరికి వెళ్లకుండా బావులు చెరువుల దగ్గరకి వెళ్లి సాహసాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహనాల పైన ప్రజలు చీకటి కాకముందే తమ గమ్యానికి చేరుకునే విధంగా జాగ్రత్త పడాలన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లే దారులు నీళ్లు నిలిచి చాలా భయానకరంగా మారిందని అన్నారు. మరొక మూడు రోజులు ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు .నవాపేట్ మండలంలోని ప్రతి గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తోటి నాయకులకు కానీ అధికారులకు కానీ తెలియజేయాలని పేర్కొన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురైతే పక్కవారి సహాయము కోరాలని పేర్కొన్నారు. నవపేట్ మండలంలోని ఏ గ్రామంలోనైనా సమస్యలు ఉంటే వెంటనే తోటి స్నేహితులతో పంచుకోవాలని ఆయన అన్నారు.

# ఎల్లాపూర్ బ్రిడ్జిని పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి

ఆనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం




**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వద్ద మంజీరా ప్రవాహాన్ని శనివారం మెదక్ ఆర్డీఓ రమాదేవి పరిశీలించారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ బ్రిడ్జి వద్ద మంజీరా ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ రమాదేవి మాట్లాడుతూ వరద ఉధృతిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ముఖ్యంగా పశువుల కాపరులు, రైతులు, మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరిసర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళరాదని హెచ్చరించారు. అధికారులు నిరంతరం 24 గంటలపాటు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# ఏడాదిన్నర కాలం తర్వాత గ్రామాల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి




**అక్షర విజేత నర్సింహులపేట :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికల రణభేరి ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలకు ఆశహులకు ఏడాదిన్నర కాలం నుండి నిరాశే ఎదురయింది, రాష్ట్ర ప్రభుత్వం42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకై, బిల్లును రాష్ట్రపతి ఆమోదితం కొరకు పంపగా, రాష్ట్రపతి నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ప్రభుత్వమే ప్రత్యేక ఆర్డినెన్స్ తెచ్చి స్థానిక సమరానికి వెళ్లాలనే ఉద్దేశంతో ఉండగానే, ఎన్నికల ప్రక్రియ ఆలస్యం అవుతుందని, ప్రభుత్వ నిర్లిప్త భావనతో ఆశహు లకు నిరాశే ఎదురైంది, ప్రజా ప్రయోజన వ్యాజ్యం క్రింద సామాజికవేత్త హైకోర్టులో ఫీల్ వేయగా హైకోర్టు జోక్యంతో ఇటు ప్రభుత్వం అటు ఎన్నికల కమిషన్ను నెల రోజులలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సూచించగా ఎట్టకేలకు సెప్టెంబర్ 27 శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో మండలాలలో పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసిలు, రిజర్వేషన్లు ప్రభుత్వం ప్రకటించగా , దీంతో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో ఎన్నికల సందడి మొదలై, పండుగ వాతావరణం సంతరించుకుంది.

# నేడు మీరా?న్పేట్ ఫ్యూచర్ సిటీ కి సీఎం రేవంత్ రెడ్డి రక

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం మీరా?న్ పేటలో ఫ్యూచర్ సిటిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భూమిపూజ, కార్యక్రమానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ముఖ్యమంత్రి పాల్గొనే స్థలాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. మామిడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారు సహా కాంగ్రెస్ నాయకులు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరం మార్చుతున్న రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు.



# శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి కళ్యాణం లో పాల్గొన్న మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి



**అక్షరవిజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలో సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవంలో మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు చేసారు. అర్చకులు జీవన్ రెడ్డికి స్వామివారి శేషవస్త్రం ప్రసాదమును అందజేసి ఆశీర్వచనాలు చేశారు. అనంతరం ఆయన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా ఆయుధ పూజ











**అక్షర విజేత ఖమ్మం:-** నవరాత్రుల శుభసందర్భంగా దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో ఆయుధ పూజను ఆచార సంప్రదాయాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయడం విశేషం. కళాశాల ప్రిన్సిపాల్ మరియు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ %-% "ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆయుధ పూజను నిర్వహించడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఉద్యోగులకు నూతన వస్త్రాలు అందజేయడం మా కుటుంబ స్ఫూర్తిని, బంధాన్ని మరింత బలపరుస్తుంది'' అని అన్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ దరిపల్లి స్వాతి, వైస్ ప్రిన్సిపాల్ చైతన్య పాల్గొని సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న విభాగాధిపతులు ఏవో చిరంజీవి, ప్రియాంక, మానసరాజ్, నవీన్, శ్రీనివాస్, రవికుమార్, వెంకట్రావు, ప్రసన్న లక్ష్మీ, ప్రవీణ్, సాదిక్, రహమతి, శ్రావణి తదితరులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. పూజ అనంతరం విద్యార్థులు, సిబ్బందితో కలిసి పండుగ వాతావరణంలో కళాశాల ఆవరణ ఆనందోత్సాహాలతో మార్మోగింది.

# కాప్రా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామిదేవాలయం లో ఘనంగా శరన్నవరాత్రు ఉత్సవాలు

ప్రత్యేక పూజ లో పాల్గొన్న కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మందుముల పరమేశ్వర్ రెడ్డి..





**అక్షర విజేత, కాప్రా :** మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా కాప్రా శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రులలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ- కాప్రాలో పురాతన చారిత్రక శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం నిర్వహించబడుతున్న శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాలక్ష్మి దేవీ అలంకరణలో అమ్మవారిని దర్శించికుని సహస్ర దీపోత్సవ పూజ లో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారిని రోజుకొకరూపంలో అలంకరిస్తూ కొలుస్తారని. మన తెలంగాణ ప్రాంతంలో దసరా పండగ పెద్ద సంబురంగా జరుపుకుంటారన్నారు. ఉప్పల్ నియోజకవర్గం ప్రజల క్షేమం కోరుతూ అమ్మవారిని ప్రార్థించానన్నారు. అందరికి ముందుగా దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి , ఆలయ ఈఓ కృష్ణమాచార్యులు , మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేందర్ ,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేషు , ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ , మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్ , జిల్లా ఏఎంసి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , కాప్రా - ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ల కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి,సంతోష్ చారి,సోమ్నాధ్, కెరాజు ,మూర్తుజా,అహ్మద్,భూపాల్ రెడ్డి, అజీజ్, నర్సింహా కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సభ్యులు ఇమ్రాన్ తదితరులుశ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, పబ్బతి నరేందర్ గౌడ్, ఉప్పల వినోద్ కుమార్, శ్గడ్డి సత్యనారాయణ , శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# కాలేజీలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలి

జంగారెడ్డిగూడెం డిఎస్పి యు. రవిచంద్ర.



**అక్షరవిజేత., లింగపాలెం:-** కాలేజీలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థి క్రమశిక్షణ బాధ్యతాయుతంగా ఉండాలని జంగారెడ్డిగూడెం డిఎస్పి యు. రవిచంద్ర అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మాజీగూడెం ప్రతిభా జూనియర్ కళాశాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కాలేజీ చదువు విద్యార్థిని విద్యార్థులకు మంచి భవిష్యత్తు, ఉన్నత స్థితికి తీసుకు వెళుతుందని డీఎస్పీ అన్నారు. కళాశాలలో గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, స్వీయ రక్షణపై ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. క్రాంతి కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు పోలీస్ శాఖ చేపట్టే కార్యక్రమాలను గురించి వివరించారు ధర్మాజీగూడెం సబ్ ఇన్స్పెక్టర్ కె. వెంకన్న మాట్లాడుతూ మంచి మరియు చెడు టచ్ మధ్య తేడా, స్వీయ రక్షణ పద్ధతులు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో మోసాలు, మహిళలపై జరిగే నేరాలపై చట్టాల వివరణ సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం క్రమ శిక్షణ, బాధ్యతాయుతమైన చదువు ఎంతో ముఖ్యమని తెలియ చేశారు. అత్యవసర సమయంలో డయల్ 112 ద్వారా సత్వర సహాయం పొందవచ్చని వివరించారు.కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కోసూరి నరసింహారావు, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ సుజాత కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రత్నారావు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్.పి.టి.సి., ఎం.పి.పి స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు

రిజర్వేషన్ లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించిన కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.





**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మహిళా రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎంపిపి. స్థానాల కొరకు ఎస్.టి,ఎస్.సి బి.సి., జనరల్ రిజర్వేషన్లకు సంబంధించి మహిళా రిజర్వేషన్ కొరకు లాటరీ పద్ధతిన కేటాయింపు నిర్వహించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్లు, బి.సి. డెడికేషన్ కమిటీ నివేదిక ప్రకారం బి.సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగిందని తెలిపారు. జెడ్.పి.టి.సి. కొరకు 3 ఎస్.టి., 4 ఎస్.సి., 9 బి.సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎం.పి.పి. కొరకు 3 ఎస్.టి., 4 ఎస్.సి., 9 బి.సి., 5 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 9 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇంట్లో విగ్రహాలు పెట్టి పూజించడం సరైన విధానం కాదని అంటున్నారు.అది నిజమేనా?



ఎవరికి వారు.. తామే అన్నీ తెలిసిన వాళ్లమని అనుకుంటారు. తోచింది ఏదో చెబుతుంటారు. అవన్నీ నిజాలు అని మనం ఎందుకు అనుకోవాలి. భగవంతుడు అంతటా ఉన్నాడు. కానీ, వ్యక్తమయ్యే 'రూపం' ఉన్నప్పుడే మనం ఆ విగ్రహాన్ని చూస్తూ మన మనసు నిలుపుకొనే ప్రయత్నం చేస్తాం. పూజ, సంకీర్తన, అర్చన.. ఇత్యాదులన్నీ మన చిత్తాన్ని శుద్ధి చేసుకోవడానికే. తద్వారా ఆ వ్యక్తి, సానుకూల భావనతో జీవించగలుగుతాడు. ఆవాహన అనే ఒక ప్రక్రియ ఉంది. అది అత్యంత విజ్ఞానపూరితంగా ఉంటుంది. అంతటా ఉన్న శక్తిని విగ్రహంలోకి తీసుకొని రావడం. దానికి మన భావబలం, మంత్రబలం తోడుకావాలి. అప్పుడు శక్తి.. విగ్రహాలలో ఉత్పన్నం అవుతుంది. ఇంట్లో కానీ, ఆలయాలలో కానీ విగ్రహాలకు శక్తి ఉంటుంది. అది మన భావబలంతోనే సమకూరుతుంది. ఆలయాలలో ఒక విధానం (ప్రాసెస్)తో విగ్రహ ప్రతిష్ఠాపన చేస్తారు. వాటిని ఊరికే కొట్టి పారేయకూడదు. చాలా లోతైన విజ్ఞాన విధానం అది. పాజిటివ్ ఎనర్జీని మనం విగ్రహం ద్వారా పొందుతాం. అంతెందుకు.. తులసి మొక్క చుట్టూ ఒక పాజిటివ్ ఎనర్జీ ఉంటుంది. అందుకే, ఇళ్లల్లో అంతగా నిలిచిపోయింది. మీరు అడిగిన విషయం ఎంతో విపులంగా చెప్పాల్సింది. కాబట్టి, దానిపట్ల మీకు వక్రదృష్టి వద్దు. మన పూర్వీకులు మనం చెడిపోవాలని ఆ పద్ధతులు పెట్టలేదు. చైతన్యవంతం కావాలని చెప్పారు. అవి పాటించడం వల్ల బాగుపడేది మనమే! కిందిభాగం మొత్తం ఓపెన్ పెట్టుకొని, ఫస్ట్ ఫ్లోర్‌లో ఇల్లు కట్టుకోవడం వల్ల దోషంలేదు. అయితే.. పైన ఉండే ఇంటిలోకి స్లాబు బయటినుంచి వాయవ్యంలో లేదా ఆగ్నేయంలో మెట్లు పెట్టుకొని వెళ్లాల్సి ఉంటుంది. స్టిల్ట్ భాగం.. అదే కింది భాగంలో నైరుతిలో ఒక ఆఫీస్‌ను అవసరమైనంత స్థలం తీసుకొని కట్టుకోవచ్చు. ఆ ఆఫీస్ స్థలం పోను మిగతా భాగం పార్కింగ్ పెట్టుకోవచ్చు. అయితే.. ఆఫీస్ నుంచే మెట్లు పెట్టుకొని ఫస్ట్ ఫ్లోర్‌లోకి వెళ్లకూడదు. తద్వారా ఇంటి పైభాగం నుంచి కిందికి నైరుతి నుంచి నడక వచ్చి.. పెద్దదోషం అవుతుంది. కింద ఆఫీస్, పైన ఇల్లు సపరేటుగా ఉండటం మంచి విధానం. అప్పుడు ఇంటికి ప్రైవసీతోపాటుగా వాస్తుదోషం కూడా లేకుండా ఉంటుంది. అన్నీ సరిగ్గా ఆలోచించి ఇల్లు కట్టుకోండి. ఈలోకంలో ఎవరు ఎంత పెద్ద ఇల్లు కడతారో.. ఎవరు ఏ చిన్న ఇంట్లో సర్దుకొని జీవిస్తారో చెప్పడం కష్టం. ఎవరి అవసరాలు వారివి. ఎవరి ఆర్థిక స్థితులు వారివి. శాస్త్రం.. అందరూ ఇంతే వైశాల్యంలో ఇండ్లు కట్టాలి అని చెప్పలేదు. అలా అయితే.. రాజుల గృహాలు, సత్రాలు, మఠాలు, మందిరాలు అంత విభిన్న వైశాల్యంలో ఎందుకు ఉంటాయి? కాంపౌండు లోపలి ఖాళీ స్థలం.. ఎదురుగా కట్టిన ఇంటికి పడమర తగిలినా.. నైరుతిలో తగిలినా.. అది పోటుకాదు %-% చూపుకాదు. ఎలాంటి దోషంకాదు. కొందరు అతిగా ఆలోచించి, వాటిని పక్కింటి సందిపోటు అంటారు. అవి వీధులు కావు. వాటిని ఓపెన్ ప్లేస్, ఇంటి చుట్టూ వదిలిన ఆవరణగా భావించాలి. 'మీ పక్కింటి ఆయన లావుగా ఉన్నాడు.

# నిబద్ధత కలిగిన నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కార్పొరేటర్ బన్నాల







తొలితరం ఉద్యమకారుడికి ఘనంగా నివాళులు కార్పొరేటర్ బన్నాల..

**అక్షర విజేత,ఉప్పల్ చిలకనగర్ :** మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం పరిధిలోని చిలుక నగర్ డివిజన్లో ఘనంగా నివాళు లర్పించిన బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మరియు డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాటం, గైర్ ముల్కీ ఆందోళన, తెలంగాణ ఉద్యమంలో తమదైన పాత్ర పోషించిన స్వతంత్ర సమరయోధులు నిబద్ధత కలిగిన రాజకీయవేత మాజీ మంత్రివర్యులు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఉద్యమ నాయకులు సకినాల ప్రసాద్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, రామాంజనేయులు, అడ్వకేట్ పవన్,శ్యామ్,బంటి మొదలగు వారు పాల్గొన్నారు.

# నీటిలో మునిగిన జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం







నిండుకుండలా ప్రవహిస్తున్న కాగ్న నది

ఇండ్లలోకి చేరిన వరద నీరు

భారీగా పంట నష్టం ఎటు చూసినా వరద నీరు

**అక్షర విజేత, తాండూరు :** రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఉదృతంగా ప్రవహిస్తున్న జీవన్గి కాగ్న నది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం, కళ్యాణ మండపం, పూర్తిగా నీటిలో మునిగిపోయింది ఈ వర్షాకాలంలో ఈ విధంగా ప్రవహించడం రెండవసారిగా భారీగా కురిసిన వర్షం వరద నీరు నిండుకుండల కాగ్నప్రవహిస్తుంది, నవాంద్గి కాగ్న నది ఉధృతంగా ప్రవహిస్తున్నది ఒడ్డున ఉన్న శివలింగాన్ని వరద నీరు తాకడం జరిగింది,

**ఇండ్లలోకి వరద నీరు**

జీవన్గి కాగ్న నది ఒడ్డున ఉన్న ఇండ్లలో మొత్తం నీరు చేరడంతో ఇంట్లో ఉన్న వస్తువులన్నీ నాని పోవడంతో బయటకు తీయలేని పరిస్థితి ఆ ప్రాంతంలో మొత్తం భారీగా వరద రావడంతో ఏమి చేయలేని పరిస్థితిలో భయంతో ఉన్నారు, ఊరేదమ్మగుడి, సెంటర్ గవర్నమెంట్ ఆఫీస్, ఎస్సీ కాలనీ స్మశాన వాటిక, ఈ ప్రాంతం మొత్తం వరద నీరు రావడంతో బయటికి వెళ్లడానికి కూడా భయంతో ఇండ్లలోనే ఉంటున్నారు, ఇండ్లలోకి వరద నీరు చేరిన కాలనీవాసులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**భారీగా పంట నష్టం**

బషీరాబాద్ మండలంలో భారీ వర్షానికి పత్తి కంది మినుము మొక్కజొన్న పంటల్లో వరద నీరు చేరడంతో పంట పాడైపోవడం జరిగింది. దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతిని పోవడం జరిగింది పత్తి పంటకు ఒక ఎకరాకు సుమారు 30వేల పైన పెట్టుబడి పెట్టిన పంట మొత్తం దెబ్బతినిపోయింది ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# వారసత్వ రాజకీయ మీమాంస



వారసత్వ రాజకీయాలపై వాదోపవాదాలు అనేకం వింటుంటాము గాని, విషయాన్ని లోతులకు వెళ్లి అర్థం చేసుకునే చర్చలు కనిపించటం లేదు. వారసత్వ రాజకీయాలు భారతదేశంలోనే కాదు, అనేక ఆసియన్, ఆఫ్రికన్, లాటిన్ అమెరికన్, పాశ్చాత్య దేశాలలోనూ ఎందుకున్నాయన్నది మనం వేసుకోవలసిన మొదటి ప్రశ్న. వారసత్వ రాజకీయాలన్నవి ప్రపంచం ఆధునిక ప్రజాస్వామ్య దశలోకి ప్రవేశించటానికన్న ముందటి మధ్యయుగాల కాలంలో, ఇంకా చెప్పాలంటే అంతకన్న వెనుకటి ఆదిమ జాతి సమాజాలలోనే ఆవిర్భవించగా, ప్రజాస్వామ్య వ్యవస్థలలోనూ కొనసాగటానికి గల కారణాలేమిటన్నది రెండవ ప్రశ్న. అవి నిజంగా ప్రజాస్వామ్య విరుద్ధమా, లేక అంతిమంగా ఆ రాజకీయం ఏ దశలోనైనా సరే ప్రజలు ఆమోదించటం, లేదా తిరస్కరించటంపై ఆధారపడి సాగుతున్నదా అనేది మూడవ ప్రశ్న. ఇప్పుడు కొన్ని ఉదాహరణలు చూద్దాము. నెహ్రూ-గాంధీ వంశంలో మోతీలాల్, జవహర్‌లాల్, ఇందిర, రాజీవ్‌ల తర్వాత సోనియా, రాహుల్ గాంధీ రంగంలోకి వచ్చారు. వీరిలో మోతీలాల్ స్వాతంత్ర్యోద్యమ కాలంలో తన ప్రతిభ కారణంగా పార్టీ అధ్యక్షునిగా ఆమోదం పొందారు. తర్వా త నెహ్రూ, ఇందిరాగాంధీల గురించి తెలిసిందే. అయితే ఇందిర, రాజీవ్, సోనియాల దశ వచ్చేసరికి ఒడిదుడుకులు మొదలై, ప్రస్తుతం రాహుల్ కాలంలో పరిస్థితి ఎందువల్ల బాగా క్షీణించింది? సూటిగా చెప్పుకోవాలంటే వీరం దరిదీ వారసత్వ రాజకీయమే. అయితే ఆ వంశస్థులకు ప్రతిభా సామర్థ్యాలుండి, బాగా పాలించినపుడు ప్రజామోదం లభించింది. ఈ రెండూ లేనపుడు, ముఖ్యంగా పరిపాలన సరి గా లేనపుడు, ప్రజలు తిరస్కరిస్తూ వచ్చారు. అంతే తప్ప, వారిది ఒకానొక వంశమా కాదా అన్నది ప్రజల దృష్టిలో సమస్య కాలేదు. ఒక వంశస్థులు పాలించటానికి ప్రజాస్వామ్యం అనే సిద్ధాంతంతో మమేకత ఉందా లేక వైరుధ్యమా అన్నది వారి దృష్టిలో ఒక ప్రశ్న కాలే దు. ఇంతకూ వారసత్వమన్నది ప్రజాస్వా మ్యం అనుకునే ఆధునిక వ్యవస్థల్లో సరైనదేనా అంటే అవుననలేము. కాని, అసలు ఈ విధమైన రాజకీయాలు ఎందుకు కొనసాగుతున్నాయన్నది జాగ్రత్తగా అర్థం చేసుకోవలసిన మొ దటి విషయం కాగా, అందుకు ప్రత్యామ్నాయత అన్నది ఏ పరిస్థితులలో ఎప్పుడు ఆవిర్భవించి ప్రజామోదాన్ని ఏ విధంగా పొందుతుందన్నది రెండవ విషయం. ఇటువంటి సమగ్ర అవగాహనలు లేకుండా కేవలం వారసత్వ రాజకీయాలను షరామామూలుగా ఆక్షేపించటం వల్ల కలిగే ప్రయోజనం ఉండదు. ఇపుడు మరికొన్ని ఉదాహరణలను చెప్పుకుందాం. తమిళనాడులో కరుణానిధి, ఆయనకు వారసునిగా స్టాలిన్ రాగా, ఉదయనిధి ఇంకా పూర్తిస్థాయి పాలకుడు కాలేదు గాని, ఇంతవరకైతే పార్టీలో గాని, ప్రజలలో గాని వ్యతిరేకతలు కన్పించటం లేదు. అందుకు ఏకైక కారణం సమర్థతలు, మంచి పాలన. ఇదే పద్ధతిలో ఇంకా అనేక రాష్ట్రాలలో, పార్టీలలో పలు ఉదాహరణలు చెప్పవచ్చు. వారస త్వ రాజకీయాలను ఇంతగా విమర్శించే బీజేపీలో కూడా. ఆ పార్టీలో వారసత్వం ప్రధాని, పార్టీ అధ్యక్ష స్థాయులలో లేకపోవటానికి, దిగువస్థాయులలో ఉండటానికి కూడా కారణాలున్నాయి. ఆ మాటకు వస్తే కమ్యూనిస్టులలో ఏ స్థాయిలోనూ అనువంశిక రాజకీయాలు కన్పించవు. కనుక, కుటుంబ వారసత్వాలే ప్రజాస్వామికతకు ఏకైక గీటురాయి అయ్యే పక్షంలో మన దేశంలో కమ్యూనిస్టులకు మిం చి ప్రజాస్వామికులు లేరు.

లాటిన్ అమెరికా, ఆఫ్రికాల వరకు వెళ్లకుండా ఆసియాలోనే మన పొరుగు దేశాలను గమనిస్తే పాకిస్థాన్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీలంకలలో ఏమి జరుగుతూ వస్తున్నదో తెలిసిందే. వీటన్నింటా గల వంశాలను ప్రజలు పరిపాలనలు బాగున్నప్పుడు ఆమోదించి, లేనప్పుడు తిరస్కరించారు. సరికొత్తగా బంగ్లాలో షేక్ హసీనా, శ్రీలంకలో గతకాలపు వివిధ కుటుంబాలన్నింటిని అధికారం నుంచి పారదోలి, కొత్త శక్తులను అదే కారణంగా అధికారంలోకి తెచ్చారు ప్రజలు. ఈ విధమైన ఆమోదాలు, తిరస్కరణలూ ప్రపంచమంతటా ఉన్నాయి. ఆ మార్పుల గురించి వార్తలు మనకిక్కడ తెలియకపోవటం ఒక్కటైతే, మన పరిమిత వార్తా ప్రపంచమే సర్వస్వమని భావించి, ప్రపంచం వైపు దృష్టి సారించకపోవటం మరొకటి అవుతున్నది. నిజానికి ఇందుకు, ఆధునిక ప్రజాస్వామ్యానికి నిలయాలనుకునే పాశ్చాత్య దేశాలు సైతం పూర్తిగా మినహాయింపు కావు. అక్కడ ఇంగ్లండ్‌తో సహా కొన్ని దేశాలలో అసలు నామమాత్రంగానైనా రాచరికాలు ఎందుకున్నట్టు? బ్రిటిష్ వారు కామన్‌వెల్త్ పేరిట, తమ మాజీ వలస దేశాలపై తమ రాచరికం పట్ల విధేయతను రుద్దుతున్నది ఎందువల్ల? కొన్ని యురోపియన్ దేశాల చట్టసభలలో వారసత్వ సభ్యత్వాలు ఎందుకు కొనసాగుతున్నాయి? దీనినంతా అక్కడి ప్రజాస్వామిక వ్యవస్థలు, ప్రజలు ఆమోదించటం ఎందుకోసం? పరిస్థితులు ఇవి కాగా, ఈ వాస్తవాలను విస్మరిస్తూ కొందరు ఇతరులపై వారసత్వాలు, అప్రజాస్వామికతలు అంటూ గురివింద విమర్శలు చేయటంలోని నిజ ఉద్దేశాలు ఏమిటో గ్రహించలేని వారెవరైనా ఉంటారా? ఇందుకు సంబంధించి అర్థం చేసుకోవలసిన ముఖ్యమైన విషయాలు కొన్నున్నాయి. అధికార వారసత్వాలు, ఆ పద్ధతిలో వచ్చిన వారసులను వారి సమర్థతలను బట్టి ప్రజలు అంగీకరించటం లేదా అంగీకరించకపోవటమన్న సంప్రదాయం ఆదిమ తెగల నుంచే మొదలైంది. తదనంతర యుగాలలో కొనసాగి ఇప్పటికీ కన్పిస్తున్నది. ఇది మొదటి విషయం. బ్రిటిష్ వలసల పాలన ముగిసి ఇక స్వాతంత్ర్యం రానుండగా, కొత్త వ్యవస్థలో ఇక రాచరిక వారసత్వాలు ఉండవని గ్రహించిన గతకాలపు రాజవంశాల వారు కాంగ్రెస్‌లో చేరటం లేదా స్వతంత్రులుగా పోటీ చేయటం వంటి మార్గాలలోకి వెళ్లి, తమ ప్రభావంలో గల ప్రాంతాలలో ఆ తర్వాత కూడా రాజకీయ వారసత్వాలు కొనసాగేట్టు చూశారు. అవి పలుచోట్ల ఇంకా ఉన్నాయి. జనసంఘ్, స్వతంత్ర పార్టీలు ఏర్పడినాకా కొందరు వాటిలో చేరారు. ఇది రెండవది. ఆధునికతలు వచ్చినా కొద్దీ వారసత్వాలు బలహీనపడి ప్రజాస్వామికతలు రాగలవనే థియరీలు ఉన్నాయి గాని, ఆధునిక కాలంలోనూ ధన బలం, కులబలం ఉన్నవారు రాజకీయ బలం కూడా సంపాదించి వారసత్వాలను తేలికగా కొనసాగించారు. ఇది మూడవది. వీటన్నింటి మధ్య, పైన చెప్పుకున్నట్టు, ఎవరి వారసత్వాలు ఏవైనా వారి సమర్థతలు, ప్రజాదరణ అన్నవి ఆ వారసత్వాలు కొనసాగేందుకు లేదా చెదిరిపోయేందుకు ఆధారంగా మారాయి. అది కూడా ప్రజాస్వామ్యమే. ఇటువంటి ప్రజాస్వామిక చైతన్యాలు పెరిగే కొద్దీ, ఎవరి వారసత్వాలు ఏవైనా వాటిపట్ల సంప్రదాయిక భక్తి విధేయతలు బలహీన పడుతున్నాయి. సమర్థత, సుపరిపాలన గీటురాళ్లవుతున్నాయి. అందువల్ల, యథాతథంగా వారసత్వ రాజకీయాల గురించి మితిమీరిన ఆందోళన అక్కరలేదు.

# దక్షిణ కొరియా అధ్యక్షుడికి షాక్ అరెస్ట్ వారెంట్ జారీచేసిన కోర్టు




దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఎమర్జెన్సీ వివాదం నేపథ్యంలో ఇప్పటికే అభిశంసనను ఎదుర్కొంటున్న ఆయనకు అక్కడి కోర్టు షాక్ ఇచ్చింది. దేశంలో మార్షల్ లా విధించిన కేసులో అరెస్టు చేసేందుకు వారెంట్ జారీ చేసింది. యోల్‌ను అదుపులోకి తీసుకుని, ఆయన కార్యాలయంలో సోదాలు చేసేందుకు న్యాయస్థానం అనుమతిచ్చిందని దర్యాప్తు అధికారులు వెల్లడించారు. దీంతో యోల్‌ను త్వరలోనే అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నెల 3న దేశంలో ఎమర్జెన్సీ విధిస్తున్నట్లు యోల్ ప్రకటించడం సంచలనం రేపింది. ప్రస్తుతం ఈ కేసులో అధ్యక్షుడిని పోలీసులు, రక్షణ మంత్రిత్వ శాఖ, అవినీతి నిరోధక శాఖల అధికారులతో కూడిన సంయుక్త బృందం విచారిస్తున్నది. కాగా, ఇప్పటికే ఈ కేసులో మూడుసార్లు పిలిచినప్పటికీ యోల్ విచారణకు హాజరుకాకపోవడంతో అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు కోర్టును కోరారు. దీంతో పోలీసుల విజ్ఞప్తిని కోర్టు అంగీకరించింది. విచారణలో నేరం రుజువైతే ఆయనకు జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉన్నది. కాగా, డిసెంబర్ 14న దేశంలో మార్షల్ విధించినందుకు ఆయన వ్యతిరేకంగా విపక్షాలు నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. దీనికి అనుకూలంగా 204 మంది ఓటువేయగా, 85 మంది మాత్రమే వ్యతిరేకించారు. అప్పటి నుంచి యూన్? అధికారాలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. అయితే యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగించాలా లేదావద్దా అనే అంశాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది. అభిశంసన తీర్మానాన్ని కోర్టు 180 రోజుల్లోగా పరిశీలిస్తుంది. ఆయనను పదవి నుంచి తొలగించాలని ఆదేశిస్తే, 60 రోజుల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com